



ఆంధ్రా భద్రాద్రి గొల్లలమామిడాడలో ఆలయ శిఖరం.. సీతారాముల ఉత్సవ విగ్రహాలు

రాముడి పెళ్లికి.. రత్నగిరి ముస్తాబు
శ్రీరామగిరిలో సర్వం సిద్ధం
ఇందుపల్లిలో బొందరాములోరు 6

అందరి బంధువయా.. భద్రాచల రామయ్యా!

నేడు రాములోరి కల్యాణం

గొల్లలమామిడాడ ముస్తాబు

అందరి బంధువయా.. భద్రాచల రామయ్య.. ఆదుకునే ప్రభువయ్యా..మా అయోధ్య రామయ్య.. రాములోరంటే గ్రామాల్లో ఒక సెంటిమెంట్.. నిత్యం ఆయన సేవలోనే తరిస్తారు.. కొలుస్తారు.. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.. సీతారాముల కల్యాణం చూతము రారండి.. అంటూ భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడలో దశాబ్దాల తరబడి సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. మన రాష్ట్రంలోనే ఒంటిమిట్ట తర్వాత అంతటి ప్రాచుర్యం పొందిన అతి పెద్ద రామాలయం ఇదే. ఆంధ్రా భద్రాద్రిగా పేరుగాంచిన ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. తూర్పు, పశ్చిమ దిశల్లో అత్యంత ఎత్తయిన గోపురాలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. రామాయణ, భాగవతాల్లోని అపురూప ఘట్టాలతో మనోహరంగా తీర్చిదిద్దిన శిల్పాలు అద్భుతంగా కనిపిస్తాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం కోదండరాముడి ఆలయంలో జరిగే కల్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేశారు. వివాహం కానివారు స్వామి వారి పెళ్లి తలంబ్రాలు శిరస్సుపై ధరిస్తే కల్యాణం జరుగుతుందని..సంతానం లేని దంపతులు తలంబ్రాల బియ్యాన్ని క్షీరాన్నంగా చేసుకుని భుజిస్తే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం.కలెక్టర్,ఎస్పీలు కుటుంబ సమేతంగా విచ్చేసి ముత్యాల తలంబ్రాలు అందించడం ఆనవాయితీ. ఆదివారం కల్యాణం, సోమవారం సుప్రభాత సేవ,నిత్య పూజ, తీర్థగోష్టి, 8వ తేదీన శేషవాహనంపై స్వామి వారి బ్రహ్మోత్సవం,10న స్వామి వారి పుష్కరిణి వద్ద వసంతోత్సవం, చక్రస్నానాలు, 11న నిత్యార్చన, ఉయ్యాల సేవ, శ్రీపుష్పయాగం నిర్వహిస్తారు. - కాకినాడ/ఆంధ్రజ్యోతి



ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 9.5 అడుగుల నీటిమట్టం

గోదారి.. నీరేది!

కాలువలకు నీరు కట్టేస్తే.. గొంతు తడిపేది కన్నీళ్లే!

తూర్పుగోదావరి.. 'పేరు'లోనే గోదావరి.. ఎందుకంటే.. జిల్లాకు జీవం గోదావరి.. ఆ గోదావరే లేకపోతే ఈ ప్రాంతమంతా ఎడారే.. ఆ నాడు కాటన్ మహాశయుడు గోదావరిపై బ్యారేజీ నిర్మించి గోదావరి జిల్లాల రైతులకెంతో మేలు చేశాడు. అందుకే నేటికీ కాటన్‌ను జిల్లావాసులు దేవుడిగా కొలుస్తారు. గోదావరి ద్వారా ప్రతి ఏటా వేలాది టీఎంసీల నీరు మనకు లభిస్తున్న సంగతి తెలిసిందే.అందులో కొద్దిశాతం కూడా మనం వినియోగించుకోలేకపోతున్నాం. తీవ్ర నీటి ఎద్దడితో కొట్టుమిట్టాడుతున్నాం. నేటికీ ఈ పరిస్థితుల్లో మార్పురాలేదు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా తాగునీటి ఎద్దడి ఉండటానికి నిర్లక్ష్యమే కారణం..

(రాజమహేంద్రవరం/అమలాపురం - ఆంధ్రజ్యోతి)

రానున్న రెండు నెలలు ప్రజలు తాగు, సాగునీటి ఎద్దడిని ఎదుర్కోనున్నారనే పరిస్థితులు ఉత్పన్నం కానున్నాయి. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పటికే శివారు భూములకు దాళ్వాకు అవసరమైన సాగునీరందని కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. నీటి ఎద్దడిని అధిగమించడానికి జలవనరులశాఖ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన మేర ప్రయోజనాలు చేకూర్చలేదు. డ్రెయిన్లలో క్రాస్‌బండ్లు ఏర్పాటు చేసి శివారు ప్రాంత భూములకు నీరందించాలని కోనసీమ కలెక్టర్ ఇప్పటికే ఇరిగేషన్, డ్రెయిన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు.ఆ దిశగా వారు ప్రయత్నాలు చేస్తున్నారు. సాధారణంగా రబీ సీజన్‌తోపాటు మంచి నీటి అవసరాలకు, చెరువులకు సుమారు 120 టీఎంసీలు అంచనా వేస్తారు. ఇప్పటివరకూ 103 టీఎంసీల నీటిని వాడారు.11,300 క్యూసెక్కుల నీటిని ఒక టీఎంసీగా పరిగణిస్తారు. మరో పది రోజుల పాటు కాల్వలకు నీరిస్తారు. ఈలోపు పంట అవసరాలు, మంచినీటి అవసరాలు, చేపల చెరువులకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అయితే నీరు కాల్వలకు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో మంచినీటి ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నీరు నింపే పరిస్థితి లేదనేది ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజల ఆవేదన. కోనసీమ సెక్కుల నీరు వస్తోంది. తూర్పు డెల్టాకు 3 వేల క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 2 వేల క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5,300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోలవరం స్లూయిస్ వద్ద సుమారు 20 టీఎంసీల వరకూ నీరు ఉన్నట్టు చెబుతున్నారు. దీంతో ఈ సీజన్‌కు పెద్దగా నీటి సమస్య ఉండదని ఇరిగేషన్ ఎస్ఈ కె.గోపీనాథ్ తెలిపారు. ఇదిలా ఉండగా ధవళేశ్వరం బ్యారేజీ నీటిమట్టం ప్రస్తుతం 9.5 అడుగులు ఉంది. గతేడాది ఇదే సమయానికి కేవలం 6.05 అడుగులు మాత్రమే ఉంది. గతేడాది కంటే ఈసారి బాగుందని లెక్కలు చెబుతున్నాయి.

16 నుంచి నీరు బంద్

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి వివిధ ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లే డెల్టా కాలువలను ఈనెల 16న మూసివేయనున్నారు. ప్రతి ఏటా రబీ సీజన్ ముగిసిన తర్వాత మంచినీటి అవసరాలకు నీటిని ఇచ్చి కాలువలకు నీటి విడుదల నిలుపుదల చేస్తారు. అనంతరం కాలువల ఆధునీకరణ పనులు చేస్తారు. జూన్ 1వ తేదీన కాలువలు తెరిచే అవకాశం ఉంది.

బ్యారేజీ వద్ద నీటిమట్టం ఇలా

ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో తూర్పు డెల్టాలో 2,64,533 ఎకరాలు, కోనసీమ (సెంట్రల్ డెల్టా)లో 1లక్షా 72వేల ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 4 లక్షల 60వేల ఎకరాలు ఆయకట్టు ఉంది.రబీ సీజన్ డిసెంబర్‌లో మొదలైంది. పూర్తిగా నాట్లు పడేసరికి జనవరి దాటేసింది. ఈ నేపథ్యంలో కొంతనీటి సమస్య ఉంది. వాస్తవానికి నవంబర్ 1న రబీ సీజన్ మొదలయ్యేట్టు ప్లానింగ్ ఉంటే రబీకి నీటి సమస్య ఉండదు. ప్రస్తుతం నీరు నుంచి 8 వేల క్యూ

- మరో పది రోజుల్లో నీరు బంద్
- కాలువలు కట్టేస్తున్నట్టు ప్రకటన
- నేటికీ నిండని చెరువులు
- కళతప్పిన జలాశయాలు
- శివారుకు అందని సాగునీరు
- ప్రస్తుత నీటిమట్టం 9.5 అడుగులు
- గతేడాది ఇదే రోజు 6.5 అడుగులు
- 239 టీఎంసీలు వినియోగం
- సముద్రంలోకి 4114 టీఎంసీలు

సముద్రంలోకి వేలాది టీఎంసీలు

గోదావరి జూన్ నుంచి ఇప్పటి వరకూ ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 4114 టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వదిలేయాల్సి వచ్చింది. కేవలం 239 టీఎంసీల నీరు మాత్రమే వినియోగించారు. ఒక టీఎంసీ అంటే 11,800 క్యూసెక్కులు. ఇన్ని టీఎంసీల నీటిని వదిలేసినా మన డెల్టా కాలువలు కళకళలాడిపోతాయి. అలాంటిది వేల టీఎంసీల నీటిని వినియోగించుకుంటే గోదావరి జిల్లాలతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. అందుకే పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గత వైసీపీ నిర్లక్ష్యం చేసినా.. ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడు పోలవరం పనులు వేగవంతం చేశారు.

జిల్లా పరిధిలోని నాలుగు మునిసిపాలిటీలు, 22 మండలాల పరిధిలో 220కు పైగా గ్రామాలు ఉండగా వాటిలో మెట్టప్రాంత ప్రాంతాల ప్రజలకు తాగునీరందని పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏప్రిల్, మే, జూన్ 15 వరకు ట్యాంకర్ల ద్వారా శివారు ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయడానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.కలెక్టర్ ఆదేశం మేరకు వాటి వీటికి నీటిని సరఫరా చేయనున్నారు.

ఆ మూడింటికి నీటి ఎద్దడి తప్పదా!

సామర్లకోట : సామర్లకోట గోదావరి కాలువకు గత రెండు రోజులుగా నీటి విడుదల తగ్గింది. దీంతో సాగు, తాగునీటి ఆందోళన చెందుతున్నారు. సామర్లకోట,పెద్దాపురం మునిసిపాలిటీల ప్రజలకు తాగునీటి సరఫరాకు సామర్లకోటలో వేసవి జలాశయం, మహర్షి సాంబ మూర్తి రిజర్వాయర్ ఉన్నాయి. మహర్షి సాంబమూర్తి రిజర్వాయర్ నుంచే కాకినాడ కార్పొరేషన్ ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తారు.అయితే ఈ జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటితే గోదావరి కాలువ నుంచి జలాలను మళ్లించి నిల్వలు పెంచుతారు. సామర్లకోట గోదావరి కాలువకు రెండు రోజులుగా నీటి నిల్వలు తగ్గిపోవడంతో సామర్లకోటలో ఉన్న రెండు జలాశయాలకు నీటిని మళ్లించలేకపోతున్నారు. ప్రస్తుతం గోదావరి కాలువ నుంచి నీటిని మళ్లించకపోతే రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ ఏడాది జలాశయంలో పూడిక తొలగింపు పనులు చేపడుతుండగా గోదావరి జలాలను జలాశయంలోకి మళ్లించే ప్రక్రియ గత నెల రోజుల పైబడి నిలిపివేశారు. దీంతో గోదావరి కాలువ నుంచి వస్తున్న కొద్దిపాటి జలాలనే నేరుగా ఫిల్టర్‌వాటర్ స్కీమ్‌కు పంపింగ్ చేసి అరకొరగా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు.నీటి ఉత్తమ వినియోగం నియంత్రించలేకపోవడం వల్ల సామర్లకోట, ఉండూరు, వీకే.రాయపురం, మాధవపట్నం, బోయినపూడి, పిఠాపురం బ్రాంచి కాలువలకు చెందిన ఆయకట్టు పొలాలకు నీటి ఎద్దడి నెలకొంది.తాగునీటి జలాశయాలకు నీటి మళ్లింపు పూర్తిగా నిలిపివేయడంతో మరో వారం రోజుల్లో సామర్లకోట, పెద్దాపురం మునిసిపాలిటీలు, కాకినాడ నగరపాలక సంస్థ ప్రజలు తాగునీటి అవస్థలు పడక తప్పదని ఆందోళన చెందుతున్నారు. సామర్లకోట గోదావరి కాలువకు ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఉన్నతాధికారులు 3,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ 60 కిలోమీటర్ల శివారున ఉన్న సామర్లకోట చేరేసరికి కేవలం 300 క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉండడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సాగునీటి అవసరాలే అంతంత మాత్రంగా ఉన్న సమయంలో ఇక తాగునీరు మళ్లింపు మరింత కష్టంగా మారనున్నాయి.



అడుగంటిన సామర్లకోట జలాశయం

ఈ సారి ప్రాజెక్టులకు నీటి సమస్య లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఇరిగేషన్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్, ఎమ్మెల్యే వాసు..సమిశ్రగూడెంలో విగ్రహావిష్కరణ చేస్తున్న ఆయన ముని మనవడు అన్షుల్ అభిజిత్

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రాజకీయ నాయకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా ఒక సంఘ సంస్కర్తగా బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు శ్లాఘనీయమని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం జాంపేట చర్చిగేటు సెంటర్‌లోని విగ్రహానికి శనివారం కలెక్టర్ ప్రశాంతి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్, జేసీ చిన్నరాముడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజశ్రేయస్సుకు కోరే వ్యక్తిగా జగ్జీవన్‌రామ్ చేసిన కృషిని కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధితో పాటు సామాజిక అసమానతలు అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ వంటి నాయకులు చూపిన బాటలో అడుగులు వేస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు.కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, వెంటపాటి వీర్రాజు, రెడ్డి మణిశ్వరరావు, తాళ్లూరి బాబూరాజేంద్ర ప్రసాద్,క్రిస్టోఫర్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

నిడదవోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం సమిశ్రగూడెం అరుంధతీపేటలో బాబూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 9 అడుగుల విగ్రహాన్ని ఆయన మనుమడు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారి మనుమడు డాక్టర్ అన్షుల్ అభిజిత్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో బాబూ యువజన సేవాసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



సీతానగరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జేసీ చిన్నరాముడు చిత్రంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులు

216 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు

సీతానగరం,ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జేసీ చిన్నరాముడు తెలిపారు.చినకొండేపూడి సొసైటీలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతుల కోసం గిట్టుబాటు ధర కల్పించామని, పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు కావాల్సిన టార్పాలిన్లు, ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామన్నారు. అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డీవో కృష్ణనాయక్ మాట్లాడుతూ రైతు కుటుంబాలకు నష్టం కలగకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం ధాన్యం లారీకి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ మల్లికార్జునరావు, ఏవో సూర్య రమేష్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



ప్రాణాలతో..ఆటలా!

ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా యువత ఈత విన్యాసాలు మాత్రం ఆగడం లేదు..వేసవి నేపథ్యంలో రోజురోజుకూ పెరిగిపోతూనే ఉన్నాయి.. రాజమహేంద్రవరం పుష్కరఘాట్‌లోని ఈ చిత్రాలే చూడండి.. ఒక యువకుడు పాత రైలు వంతెన పై నుంచి గోదావరిలోకి దూకుతున్నాడు.. ప్రతి రోజూ ఇటువంటి దృశ్యాలు కోకొల్లలు.. అయ్యా అధికారులు ఒకసారి దృష్టి పెట్టండి. -7లో



బెల్ట్.. తీయరా!

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

మద్యం వ్యాపారులు నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. ధరలు పెంచి మందుబాబుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఒక పక్కన ప్రభుత్వం మద్యం ధరలు తగ్గించినా ఫలితం లేకుండా పోతోంది. జిల్లా వ్యాప్తంగా కొన్ని షాపుల్లో అదనంగా రూ.10 వరకూ వసూలు చేయడం గమనార్హం. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం ప్రతీ బాటిల్ మీద సరాసరి రూ.50 వరకూ తగ్గించింది. జిల్లాలో రాజకీయుల ముసుగులో లిక్కర్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న అనేక మంది దోపిడీకి పాల్పడుతున్నారు. మరో వైపు మండల యూనిట్‌గా తీసుకుని మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో జిల్లాలో ఎక్కడికక్కడ బెల్ట్ జోరు పెరిగింది. ప్రతి మండలంలోనూ అనధికారికంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. వాస్తవానికి జిల్లాలో 125 అధికారిక మద్యం దుకాణాలు ఉన్నాయి.మండలం యూనిట్ తీసుకుని షాపులు కేటాయించడంతో ప్రస్తుతం అదే ప్రాతిపదికన షాపులు ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కో నియోజకవర్గంలో సుమారు 40 నుంచి 50 వరకూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్టు సమాచారం.పైగా ఇక్కడ ఎంఆర్‌పీ కంటే కనీసం రూ.30 అదనంగా అమ్ముతుండడం గమనార్హం. అధికారుల మద్యం షాపుల్లో జిల్లాలో చాలా చోట్ల ఎంఆర్‌పీ కంటే రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం సిటీలో మాత్రం వసూలు లేదని అధికారులు చెప్పడం గమనార్హం. మరో వైపు జిల్లాలో నాటు సారా ఆగలేదు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలతో పాటు జిల్లావ్యాప్తంగా అనేక చోట్ల నాటు సారా తయారీ,రవాణా, విక్రయం ఇష్టానుసారం సాగుతోంది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వ నవోదయం కార్యక్రమంలో చాలా వరకూ మార్పు తెచ్చింది. కానీ గత వైసీపీ ప్రభుత్వం వదిలేసింది. సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ నవోదయం-2ను అమలు చేస్తుంది.

- గ్రామాల వారీగా బెల్ట్ షాపులు
- జిల్లాలో సుమారు 200పైనే?
- దుకాణాలకు అనుబంధం
- ధర పెంచి విక్రయాలు
- షాపుల వద్ద రూ.10 అదనం
- బెల్ట్ దుకాణాల వద్ద రూ.30
- పెరిగిన సారా విక్రయాలు
- ఇప్పటి వరకూ 623 కేసులు

ఈ ఏడాది పలు కేసులు

ఈ ఏడాది జిల్లాలో సారా, బెల్లం ఊట వంటి తయారీదార్లపై 623 కేసులు నమోదు చేసి 473 మందిని అరెస్ట్‌చేశారు. 5133 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 3,36,100 క్వింటాళ్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 27 వాహనాలను సీజ్ చేశారు. 7130 కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు.డీసీలపై సంబంధించి 378 కేసులు పెట్టి 382 మందిని అరెస్ట్ చేసి 1294.79 లీటర్ల ఐఎంఎఫ్‌ఎల్ స్వాధీనం చేసుకున్నారు. 206 .85 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నారు.



రాజమహేంద్రవరంలో విలేకరులతో మాట్లాడుతున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బలభద్రపురంలో క్యాన్సర్‌పై తప్పుడు నివేదిక

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలో క్యాన్సర్ బాధితుల నిర్ధారణ లెక్కల విషయంలో చాలా తప్పులు ఉన్నాయని.వైద్య ఆరోగ్య శాఖ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాట్లాడారు. బలభద్రపురం పరిసర ప్రాంతాల్లో క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్నారని అసెంబ్లీలో తాను ప్రస్తావించగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.అక్కడ వైద్య శిబిరాలు పెట్టి 33 క్యాన్సర్ కేసులు గుర్తించారని చెప్పారు. స్థానిక పీహెచ్‌సీ సెంటర్ రికార్డుల్లో నమోదు చేసిన వాటిని ప్రామాణికంగా తీసుకుని డీఎంహెచ్‌వో నివేదిక ఇచ్చేశారన్నారు.10 వేల మందికి వైద్య పరీక్షలు చేయకుండా ఎలా నివేదికలో లెక్కలు తేల్చేస్తారని ప్రశ్నించారు. రంగరాయ మెడికల్ కళాశాల వారు గ్రామంలో 399 కుటుంబాల్లో 1295 మందికి వైద్య పరీక్షలు చేసి 62 మందికి క్యాన్సర్ నిర్ధారణ చేశారని చెప్పారు. ఇంకా గ్రామంలో 8700 మందికి వైద్యపరీక్షలు చేస్తే వారిలో ఎంతమంది ఉంటారో అనే ఆందోళన నెలకొందన్నారు. ప్రజలు ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి పెరగడానికి మూలకారణం కనుగొనాలన్నారు. పొల్యూషన్ బోర్డు చైర్మన్‌కు ఫిర్యాదు చేశామన్నారు.ప్రజల ఆరోగ్యం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో టీడీపీ అధికార ప్రతినిధి సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,ముళ్లపూడి,రామారావు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణం చూతము రారండి

● నేడు శ్రీరామనవమి వేడుకలు ● ముస్తాబైన రామాలయాలు
● చలువ పందిళ్లు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీలు



పెన్సిల్‌పై సీతారామచంద్రుల ఛాయాచిత్రం



ఆత్రేయపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెర్లపాలానికి చెందిన 10వ తరగతి విద్యార్థి మెర్ల సత్య సాయి రమ పెన్సిల్‌పై సీతారామ చంద్రుల ఛాయాచిత్రాన్ని గీసి తన భక్తిభావాన్ని చాటుకున్నాడు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా వేసిన ఈ చిత్రం పలువుర్ని విశేషంగా ఆకట్టుకుంది.

చారిత్రక పురుషుడు శ్రీరాముడు

● ప్రాచీన కాలం నుంచి నాణేల ముద్రణ



సీతారామ లక్ష్మణుల చిత్రాలు ముద్రించిన విజయనగర సామ్రాజ్య నాణేలు





కార్పొరేషన్ (కాకినాడ), ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రామాయణం ప్రతి మనిషికి నిత్య పారాయణం... అని వాల్మీకి మహర్షి చెప్పారు. రాముడు ధర్మానికి నిలువెత్తు రూపం. ఒక పరిపూర్ణ మానవుడికి ఉండాల్సిన లక్షణాలు కలిగి మనిషి ఎలా జీవించాలో, ఇతరుల పట్ల ఎలా ప్రవర్తించాలో స్వయంగా ఆచరించి చూపిన చారిత్రక పురుషుడు శ్రీరాముడు. ఆయన జీవితం మానవాళికి ఆదర్శప్రాయం. అటువంటి సీతారాములపై ప్రాచీన కాలం నుంచి రాజులు, సంస్థానాధీశులు నాణేలు ముద్రిస్తున్నారు. మన చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే ఈ నాణేలను కాకినాడకు చెందిన ప్రముఖ నాణేల సేకరణకర్త మార్ని జానకీరామ చౌదరి సేకరించి భద్రపరిచారు. క్రీ.శ. 15వ శతాబ్దంలో విజయనగర పాలకులు సీతారామ లక్ష్మణులతో పాటు ఇతర దేవలను కూడా నాణేలపై ముద్రించేవారు. దక్షిణ భారతదేశాన్ని పాలించిన మధురై నాయక రాజులు కూడా శ్రీరామ, హనుమ, గణేశ వంటి చిత్రాలను కూడా ముద్రించి చలామణీ చేసేవారు. గత శతాబ్దాల్లో లభ్యమైన రామటంకాలు, రామమాడలు అని పిలిచే నాణేలను చారిత్రక పరిశోధకుల కథనాల ప్రకారం మొఘల్ పాదుషా అక్బర్, విజయనగర చక్రవర్తులు, కళింగ రాజులు ముద్రించినట్టు చెప్పారు. జె.గిబ్స్ అనే పరిశోధకుడి సమాచారం మేరకు దక్షిణ భారతదేశంలోని కొంతమంది హైందవ పూజారులు ముద్రించి, టోకెన్లుగా అమ్మడం జరిగింది.



మార్ని జానకిరామచౌదరి, నాణేల సేకరణకర్త, కాకినాడ

- ఆంధ్రజ్యోతి/కాకినాడ కార్పొరేషన్

శ్రీరామగిరిలో సర్వంసిద్ధం



వీఆర్‌పురం : ముస్తాబైన శ్రీరామగిరి దేవాలయం

వీఆర్‌పురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామగిరిలో జరగబోయే రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం చేసినట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ పెందుర్తి సుదర్శన్, ఈవో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి రెండో భద్రాద్రిగా పిలవబడే శ్రీరామగిరి కొండపై దక్షిణ ముఖంగా కొలువైవున్న సుందర సీతారామ చంద్రస్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం కోసం ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భద్రాద్రి బోట్ యూనియన్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, కుకునూరు, వేలేరుపాడు మండలలాల నుంచి కల్యాణానికి వచ్చే భక్తుల కోసం గోదావరి నదిపై మూడు బోట్లు ఏర్పాటు చేశామని బోట్ నిర్వాహకుడు మాదిరెడ్డి సత్యనారాయణ తెలిపారు.

రత్నగిరి రామయ్య పెళ్లి కొడుకాయనే..

అన్నవరం, ఏప్రిల్5 (ఆంధ్రజ్యోతి): అన్నవరం ఆలయ క్షేత్రపాలకుడిగా పూజలందుకుంటున్న సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం నాలుగు గంటలకు రామాలయంలో ప్రత్యేక వేదికపై నవదంపతులు కానున్న సీతారాములు, మరో వేదికపై పెండ్లి పెద్దలైన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను ఆశీనులు గావించి పండితులు గణపతిపూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుణ్యహవచనం అనంతరం ఉల్లాకుల గౌరీపూజ నిర్వహించగా, ముత్తైదువులు పసుపు దంచారు. చివరగా చతుర్వేద పండితులు వేద స్వస్తి గావించారు. ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఛైర్మన్ రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



అన్నవరంలో ప్రత్యేక పూజలు...

170 ఏళ్ల నాటి రామాలయం



పురాతన సీతంపేట రామాలయం

రాజమహేంద్రవరం కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రాజమహేంద్రవరంలోని సీతంపేటలో 170 సంవత్సరాల చరిత్ర కలిగిన రామమందిరంలో ఆదివారం ఉదయం శాంతి కల్యాణం, తదుపరి సీతారామ కల్యాణం వైఖానస ఆగమ పద్ధతిలో జరుగుతుందని ఆలయ అర్చకుడు వై.శ్రీనివాసాచార్యులు తెలిపారు. నవమి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదిరోజుల పాటు ప్రతిరోజూ ఉదయం స్వామివారి శాంతికల్యాణం, సాయంత్రం సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. సీతారామాలయం.. జాంపేట పోలీస్ క్వార్టర్స్‌లో ఈ ఆలయం వెలసి సుమారు 72 సంవత్సరాలైందని, దీన్ని దర్శించిన భక్తులు కోరిన కోర్కెలు సీతారాములు తీరుస్తారని నమ్మకం. అందువల్ల అనేక మంది భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని వచ్చి దర్శించుకుంటారని, ఈసారి సీతారాము కల్యాణానికి, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ దంపతులు వచ్చి పీటల మీద కూర్చుంటారని ఆలయ అధ్యక్షుడు ఏవీ రమణారెడ్డి తెలిపారు. ఈ నెల 17న ఆలయం వద్ద జరిగే మహాన్నదానానికి దాత ఎంవీ కృష్ణారెడ్డి రూ. రెండు లక్షల విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు.

రాములోరి కల్యాణంలో వింతలెన్నో..

శ్రీరామచంద్రుడు మానవునిగా జన్మించినరోజు శ్రీరామనవమి. కానీ ఆయన పుట్టినరోజు నాడే జగత్ కల్యాణ కారుకులుగా సీతారాముల కల్యాణం జరపడం అనాదిగా వస్తున్న ఆచారం. నేటి ఆధునిక సమాజంలో అష్టకష్టాలు పడుతున్నామని వాపోయేవారు ఎందరో. కానీ శ్రీరామచంద్రుడు పడినన్ని కష్టాలు ఇంతవరకు మరెవ్వరూ పడలేదంటే ఎంతమాత్రం అతిశయోక్తికాదు. ధర్మానికి ప్రతీకలైన ఆదర్శ దంపతులు సీతారాముల కల్యాణం శ్రీరామనవమి రోజున జరగని గ్రామం ఉండదు. రాములోరి కల్యాణం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరగడం విశేషం.


ఒక్కో గ్రామంలో ఒక్కో ఆచారం



భీమభక్తునిపాలెంలో విజయదశమి రోజునే కల్యాణం..

పేరూరు భీమభక్తునిపాలెంలో ఓ రామాలయం ఉంది. ఈ ఆలయంలో మాత్రం ఏటా విజయదశమి రోజున సీతారాముల కల్యాణం జరపడం ఇక్కడి ఆచారం. శతాబ్దాల కాలం కిందట నిర్మించిన ఆలయంలో తరతరాలుగా ఇదే ఆచారాన్ని గ్రామస్తులు కొనసాగిస్తున్నారు. సీతారాముల కల్యాణాన్ని శ్రీరామనవమి రోజున జరుపకపోవడానికి నాటి తరం వారు వలస కూలీలుగా పనిచేయడమే కారణమట. భీమభక్తునిపాలెం వాసులు పెంకు నేత పనిలో నిష్ణాతులు. శ్రీరామనవమి రోజుల్లో వీరంతా పెంకునేత పనుల్లో బిజీగా ఉండేవారు. నేడు పెంకుతీత పనులు లేకపోయినా అదే ఆచారాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. అయితే నవమి రోజున రామాలయం వద్ద అందరికీ పానకాలు పంచుతారు.

భట్లపాలెంలో తలంబ్రాల బియ్యంతో వంట..



సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం అందరూ ఎగబడతారు. అయితే ఇందుపల్లి శివారు భట్లపాలెంలోని శ్రీరామాలయం వద్ద మాత్రం తలంబ్రాల బియ్యంతో పిల్లలు పుట్టలేదన్న బెంగను తొలగించుకుంటారు. కల్యాణం అనంతరం సీతారాములపై పోసిన తలంబ్రాల బియ్యాన్ని ఎవరికి అందినంత వారు అందిపుచ్చుకుంటారు. సంతానం లేని దంపతులు, కుటుంబ సమస్యలతో బాధపడేవారు ఆ తలంబ్రాల బియ్యంతోనే రామాలయం వెనుక వంటలు చేసుకుంటారు. సీతారాముల కల్యాణ తంతు పూర్తయ్యేసరికి వంటలు పూర్తి కావడమే కాదు ఆ దంపతులు భోజనాలు పూర్తిచేయాలి. అలా చేసిన వారు త్వరలోనే తల్లిదండ్రులు అవుతారని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకు ఎన్నో నిదర్శనలు ఉన్నాయంటున్నారు. కల్యాణ తలంబ్రాలతో వంట చేసుకోవడం తరతరాల ఆచారం.

ఇందుపల్లిలో బొందరాములోరు..





తమిళనాడుకు చెందిన ద్రావిడ బ్రాహ్మణులు వలస వచ్చి కోనసీమలోని పలు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. అటువంటి ద్రవిడ బ్రాహ్మణులు నివసిస్తున్న ప్రాంతాల్లో సీతారాముల కల్యాణంలో ఎన్నెన్నో వింతలు ఉన్నాయి. ప్రత్యేకంగా ఇందుపల్లిలో కూర అరటిగెల బొంతను శ్రీరామచంద్రునిగా కొలుస్తారు. బొందను తిరగేసి భూమిలో పాతి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉగాదిరోజున ప్రారంభించి వసంత నవరాత్రులుగా తొమ్మిది రోజుల పాటు నిత్యం పూజలు నిర్వహించడంతోపాటు హాజరైన భక్తులందరికీ పానకాలు అందిస్తారు. శతాబ్దాల కాలం కిందటే పేరి కామయ్య అనే వ్యక్తి బొందరాముని పూజలు ప్రారంభించారని పెద్దలు చెబుతారు. శ్రీరామనవమి రోజున కల్యాణం జరిపించే బొందరాముడిని ప్రత్యేక వాహనంలో ఉంచి నిమజ్జనం చేస్తారు. ఇక ద్రవిడ బ్రాహ్మణులు నివాసముంటున్న బోడసకుర్రు, అమలాపురం దుడ్డువారి అగ్రహారంలలో శ్రీరామచంద్రుడిని డబ్బాల రామునిగా కొలుస్తారు. అదేవిధంగా పేరమ్మ అగ్రహారంలో గోదారి రాముడంటూ కల్యాణం జరిపిస్తారు.

- ఆంధ్రజ్యోతి/అమలాపురం రూరల్

నేడు ర్యాలి జగన్మోహిని కేశవస్వామి కల్యాణం

● ఏర్పాట్లు పూర్తి

ఆత్రేయపురం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పురాణ ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహిని కేశవస్వామి కల్యాణోత్సవాలు నేటి నుంచి 13వ తేదీ వరకూ రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు పెండ్లి కుమారుడిని చేయడం, గ్రామోత్సవం, అంకురార్పణ, ధ్వజారోహణం, తదితర కార్యక్రమాలను నిర్వహించి రాత్రి 8.45 నిమిషాలకు వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం శ్రీనివాసుల వెంకటాచార్యులు బ్రహ్మత్వంలో స్వామివారి కల్యాణం వైభవోపేతంగా నిర్వహించనున్నారు. 7నుంచి 9వ తేదీవరకూ స్వామి వారికి అభిషేకం, తుసిపూజ, నిత్యాపాసన తదితర కార్యక్రమాలతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 10న సదస్యం, 11న ప్రత్యేక పూజలు, 12న చక్రస్నానం, 13న శ్రీపుష్పోత్సవంతో కల్యాణోత్సవాలు ముగియనున్నాయి. స్వామివారి ఉత్సవాలకు సంబంధించి అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ ఈవో బీహెచ్వీ రమణమూర్తి తెలిపారు.



ర్యాలి జగన్మోహిని కేశవస్వామి, పూజలు చేస్తున్న అర్చకుడు

స్వామివారి చరిత్ర...

స్వయంభూగా వెలిసిన జగన్మోహిని కేశవస్వామి ముందు పురుష రూపం, వెనుక శ్రీరూపంలో దర్శనమిస్తారు. స్వామివారి పాదాల చెంత నిత్యం గంగ ఉద్భవిస్తుంది. స్వామివారి విగ్రహం ఎంతో కళా నైపుణ్యం సంతరించుకుంది. చూపరులను ఎంతగానో ఆకర్షిస్తుంది. శిల్పకళానైపుణ్యం ప్రతిబింబిస్తోంది. గర్భాలయ ప్రవేశం కలదు. రావులపాలెం నుంచి 6 కిలోమీటర్ల దూరంలో ర్యాలి గ్రామంలో స్వామి వారి సన్నిధికి చేరుకోవచ్చు.



ఆలయ రాజగోపురం

నిత్యాన్నదానం

దేశంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. భక్తులకు ఉగాది నుంచి నిత్యాన్నదానం ప్రారంభించారు. సుమారుగా నెలకు 50వేల మంది భక్తులు తరలివస్తున్నారు. 20వేల మంది భక్తులు అన్నదానం స్వీకరిస్తారని అంచనా వేస్తున్నారు. వార్షిక ఆదాయం రూ.1.20కోట్లకు చేరుకుంది. అన్నప్రసాద విరాళాలు రూ.1.40కోట్లు సమకూర్చారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.2కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు రూపొందించారు. గోపాలస్వామివారి రాజగోపుర నిర్మాణం మాసకల్యాణ భవనం వసతిగృహాల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించారు. కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ఖ్యాతిని అర్జించడంతో ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షణలు స్వామి వారికి భక్తులు నిర్వహించుకుంటున్నారు. ప్రతి నెలా మాసకల్యాణం(రూ.750). సుమారు 300 మంది స్వామి కల్యాణాలు నిర్వహిస్తారు.

వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

● వెంకన్న ఆదాయం రూ.50,34,559



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం, ఏప్రిల్5 (ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలబోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధరకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి వారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులాభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధసేవల ద్వారా స్వామివారి ఒక్క రోజు ఆదాయం రూ.50,34,559 లభించినట్లు ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



వాడపల్లిలో పర్యటిస్తున్న ఆర్డీవో శ్రీకర్

ఆర్డీవో పర్యటన

స్వామివారి కల్యాణోత్సవాలలో భాగంగా ఆర్డీవో పి.శ్రీకర్ శనివారం ఆలయంలో పర్యటించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావుతో కలిసి కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. శనివారం భక్తుల రద్దీ, ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంగళవారం స్వామివారి కల్యాణోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై తగుసూచనలు చేశారు.

కిక్కిరిసిన శృంగార వల్లభస్వామి ఆలయం

పెద్దాపురం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో తొలి తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి, భూదేవి సమేత శృంగారవల్లభస్వామివారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చకస్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామివారిని సుమారు పదివేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,18,640, అన్నదాన విరాళాల ద్వారా రూ.76,104, కేశఖండన ద్వారా రూ.6,880, తులాభారం ద్వారా రూ.200, లడ్డూప్రసాదం ద్వారా రూ.24,000, స్వామివారికి కానుకల ద్వారా రూ.110 కలిపి మొత్తం రూ.3,25,934 ఆదాయం సమకూరినట్టు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



భక్తులకు దర్శనమిస్తున్న శృంగార వల్లభస్వామి

ఘనంగా వసంత నవరాత్రి పూజలు

సామర్లకోట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వసంత నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపుర సుందరి అమ్మవారికి, కంచి మహాసంస్థానం ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం చెంతన స్వయంవరపార్వతి అమ్మవారికి ఏడో రోజైన శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలలో పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, అంజిబాబు, వెంకన్న తదితరులచే వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. నూతన పట్టువస్త్రాలతో అమ్మవారిని సర్వాంగసుందరంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



వసంతనవరాత్రి పూజలలో బాలాత్రిపుర సుందరి అమ్మవారు, పుష్పార్చనపూజలో స్వయంవరపార్వతి అమ్మవారు

క్రీడాకారులతో దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు

● తూర్పుగోదావరి ఎస్పీ నరసింహ కిశోర్

దివాన్‌చెరువు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకువస్తారని జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఏపీ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు శనివారం దివాన్‌చెరువులోని కళ్యాణ మండపంలో ప్రారంభమయ్యాయి. ఐకాన్స్ చార్టర్ ప్రెసిడెంట్ తీగలరాజా అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి వెయిట్‌లిఫ్టింగ్ ద్వారా దేశానికి కీర్తిప్రఖ్యాతులు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా పోటీల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఐకాన్స్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు ఇమ్మణ్ణి వెంకట్ మాట్లాడుతూ అండర్-15, అండర్-20 బాలుర బాలికల విభాగంలో నిర్వహిస్తున్న ఈ కుస్తీపోటీలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. రెండు రోజులపాటు జరుగుతాయని చెప్పారు. ఈ పోటీల్లోని విజేతలు ఈనెల 23న రాజస్థాన్‌లోని కోటలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎలీషారావు మాట్లాడుతూ రాజమండ్రిలో ఆనాడు తాలింఖానాలు ఉండేవని ఎందరో క్రీడాకారులు మట్టిలో కుస్తీలు పట్టేవారని, ఇప్పుడు మేట్ మీద రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జీఎస్ఎల్ సంస్థల ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఏపీ అమెచ్యూర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, కార్యదర్శి వెంకటరమణ, ఐకాన్స్ రాజమహేంద్రవరం ఉపాధ్యక్షుడు వెంకన్నబాబు, కార్యదర్శి సురేష్, ఉదయగిరి, రోటరీ రివర్ సిటీ అధ్యక్షుడు నాళం నరసింహారావు, బూరుగుపల్లి రామారావు, బూరుగుపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేసి పోటీలు ప్రారంభిస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్



కుస్తీపోటీలో తలపడుతున్న క్రీడాకారులు

శనేశ్వరాలయంలో భక్తుల రద్దీ

● స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.2.59 లక్షలు

కొత్తపేట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మందపల్లి శనేశ్వర (మందేశ్వర) స్వామివారి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే సర్వదర్శనాలు, తైలాభిషేకాలకు క్యూ కట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా రూ.2,59,464 ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



శనేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వినోదం.. ప్రమాదం!

వేసవి రావడంతో రాజమహేంద్రవరం పుష్కర్‌ఘాట్‌కి పిల్లలు ఎక్కువగా వెళ్తున్నారు. స్నానాల సమయంలో వినోదం కోసం రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. ప్రమాదమని తెలిసినా లోతుకు వెళ్తున్నారు. పాత రైలు వంతెన స్తంభాలకు వాటర్ మోటార్ల కోసం ఏర్పాటు చేసిన నిచ్చెన వంటి అమరిక ద్వారా ఎక్కి వంతెన పైనుంచి అమాంతం గోదావరిలోకి దూకుతున్నారు. కొందరు 2,3 స్తంభాల (స్పాన్లు) అవతలికి వెళ్లిపోతున్నారు. ఈ రేవులో బాగా లోతు ఉంటుంది. కానీ ఎక్కడా లోతును హెచ్చరించే బోర్డులు కానరావడం లేదు. వేసవి సెలవులు పూర్తిగా ఇస్తే ఈ రేవుకు పిల్లల తాకిడి మరీ ఎక్కువగా ఉంటుంది. గతంలో ఈ రేవులో పిల్లలు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు ఉన్నాయి. జనం భద్రతను గోదావరికి వదిలేయడం సరికాదని పలువురు అంటున్నారు.

- రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి)



'వానా'వరణం..

- కాకినాడ జిల్లాలో భారీ వర్షం
- ఉదయం హాట్.. హాట్..
సాయంత్రం కూల్ కూల్..
- నేలకొరిగిన చెట్లు, నీట మునిగిన వీధులు
- తడిసి ముద్దయిన ధాన్యపు రాశులు

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

పగలంతా ఎండవేడిమితో అల్లాడిన కాకినాడ జిల్లా వాసులు శనివారం సాయంత్రం భారీగా కురిసిన వర్షంతో సేదదీరారు. వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతూ 35 డిగ్రీలకు పైబడి నమోదవుతున్నాయి. ఎండదెబ్బకు జనం బయటకు వచ్చేందుకు బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం పదిగంటల్లోపే అన్ని పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఇక ఆఫీసులకు, వివిధ పనుల కోసం బయటకు వెళ్లే వాళ్లు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉంటే కాకినాడలో శనివారం ఉదయం 36 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. జనం ఆపసోపాలు పడ్డా రు. అయితే సాయంత్రం నాలుగు గంటల నుం చి జిల్లా వ్యాప్తంగా వాతావరణం పూర్తిగా మేఘావృతమైంది. భారీ ఈదురుగాలులు, ఉరుము లు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీం తో పలు చోట్ల వృక్షాలు నేలకొరిగాయి. మరోవైపు అకాల వర్షం అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లింది. కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట, పిఠాపురం, గొల్లప్రోలు, ఉప్పాడ, కాకినాడ రూరల్ తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. పిఠాపురంలో వర్షానికి ధాన్యపురాశులు తడిసి ముద్దయ్యాయి. కాకినాడలోని పలు రహదారులు నీటమునిగాయి. పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. కచేరీపేటలో వృక్షం కూలింది. కొత్తపేట మార్కెట్ ఏరియా, సినిమారోడ్డు, రాగంపేట, బ్యాంకు పేట, మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో భారీగా వర్షపు నీరు నిలిచింది. ఇదిలా ఉంటే కాకినాడలో సాయంత్రం 5 గంటల నుంచి అంధకారం అలుముకుంది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



కాకినాడలోని ఓ రోడ్డులో నిలిచిపోయిన వర్షం నీరు

రాష్ట్రంలోనే అధికశాతం నమోదు
కిర్లంపూడిలో 46.8 మిల్లీమీటర్ల వర్షపాతం

కిర్లంపూడి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కిర్లంపూడిలో శనివారం సాయం త్రం భారీ వర్షం కురిసింది. 46.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే అధిక వర్షపాతం కిర్లంపూడిలో నమోదైందన్నారు. గంటపాటు ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయ్యాయి. డ్రైనేజీలన్నీ ఉప్పొంగాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మామిడిరైతులు ఆందోళన చెందుతున్నారు.



కిర్లంపూడిలో నేలకొరిగిన చేలు

పిఠాపురం, గొల్లప్రోలులో
భారీ వర్షం

పిఠాపురం/గొల్లప్రోలు, ఏప్రిల్ 5(ఆంధ్ర జ్యోతి): పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వాతావరణం మేఘావృతమై భారీ గాలులతో సుమారు గంట పాటు కురిసిన వర్షంతో 2 పట్టణాల్లో రహదారులు జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ డ్రైన్లు పొంగిపొర్లాయి. పలు చోట్ల రోడ్లపై నీరు నిలిచిపోయింది. చెట్లు కొమ్మలు విరిగి పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలుచోట్ల మామిడితోటల్లో మామిడికాయలు రాలిపోయాయి. వాతావరణం చల్లబడటంతో ప్రజలు కాస్తా సేదతీరారు.



పిఠాపురంలో కురుస్తున్న భారీ వర్షం

ధాన్యం బస్తాలకు 'షెల్టర్'



ధాన్యం బస్తాలకు బస్‌షెల్టర్‌కు అక్కరుకు వచ్చింది. 216వ జాతీయ రహదారిపై తాటిపర్తి జంక్షన్‌కు దూరంగానేషనల్ హైవేస్ అథారటీ నిర్మించిన బస్‌షెల్టర్ కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ధాన్యం బస్తాలు తడవకుండా రైతులు ఈ బస్‌షెల్టర్‌లోకి చేర్చారు. వర్షానికి బయటభాగం కొంత తడిచినా కాపాడుకోగలిగామని, ఈ బస్‌షెల్టర్ ఈ విధంగా పనికొచ్చిందని రైతులు తెలిపారు.

(ఆంధ్రజ్యోతి-గొల్లప్రోలు రూరల్)

నేలకొరిగిన భారీ వృక్షాలు

మారేడుమిల్లి/కరప, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శనివారం ఈదురుగాలులకు మారేడుమిల్లి-భద్రాచలం ప్రధాన రహదారిపై భారీవృక్షం నేలకొరిగింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దేవరపల్లి సమీపంలో రహదారికి అడ్డంగా నేలకొరగడంతో శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం వైపు వెళ్తున్న వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 108 వాహనం సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో కొద్దిసేపు ఆం దోళన చెందారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని దేవరపల్లి గ్రామ యువత స్పం దించి భారీ వృక్షాన్ని నరికి తొలగించారు. అలాగే ఈదురుగాలులకు కాకినాడ జిల్లా కరప మండలం సిరిపురం-జి.బావారం రోడ్డులో భారీవృక్షం నేలకొరిగింది. దీంతో ఆ రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి.



దేవరపల్లి సమీపంలో రోడ్డుకు అడ్డంగా పడిన భారీ వృక్షం



సిరిపురం-జి.బావారం రోడ్డులో నేలకొరిగిన భారీ వృక్షం

కాకినాడ జీజీహెచ్‌లో
ఇంటిగ్రేటెడ్ సెంటర్ ప్రారంభం

జీజీహెచ్ (కాకినాడ), ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సికిల్‌సెల్, రక్తహీనత, తలసేమియా తదితర ప్రాణాంతక వ్యాధులను నిర్ధారించేందుకు దోహదపడే ఏకీకృత కేంద్రాన్ని (ఇంటిగ్రేటెడ్ సెంటర్)ను డీఎంఈ, డాక్టర్ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వీసీ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం శనివారం కాకినాడ జీజీహెచ్‌లో ప్రారంభించారు. ఐసీహెచ్‌హెచ్ సెంటర్‌కు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఏపీ బ్లడ్‌సెల్ సంస్థ రూ.24 లక్షల నిధులతో ఖరీదైన పరికరాలను అందజేసింది. ఈ ఐసీహెచ్‌హెచ్ సెంటర్‌ను డాక్టర్ నరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరికరాల ద్వారా జన్యుపరమైన ఎరుపు రక్త కణాలకు వచ్చే వ్యాధులు అనగా సికిల్‌సెల్ ఎనీమియా, తలసేమియా, హిమోగ్లోబినో ప్యాథీస్, హిమోఫీలియా వ్యాధులను నిర్ధారించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి 24 గంటల ల్యాబ్‌లో హెమటాలజీ అనలైజర్‌ను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా త్వరితగతిన సిబిసి పరీక్షల నివేదికలను రోగులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల ఓపీ పేషెంట్లకు ఏ రోజుకారోజు రిపోర్టులు ఇవ్వడం ద్వారా అదే రోజున వ్యాధి నిర్ధారణ పూర్తి చేసి అదేరోజు ఉచితంగా ఔషదాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంపీఆర్ విఠల్, ఆర్‌ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి, పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజ్యలక్ష్మి, పలువురు ప్యాకల్టీలు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



ఇంటిగ్రేటెడ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీఎంఈ డాక్టర్ నరసింహం

పల్లంలో హెపటైటిస్ కలకలం

రక్త నమూనాలు సేకరించిన వైద్యులు, 200మందికి రాపిడ్ టెస్ట్‌ల్లో పాజిటివ్



రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

కాట్రేనికోన, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో కాలేయ వ్యాధులు ప్రబలుతున్నాయన్న సమాచారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరు వైద్య బృందాలు శనివారం గ్రామంలో హెపటైటిస్ బీ,సీ పరీక్షలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి 15 ఏళ్లు దాటిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరు వేల మందికి పరీక్షలు నిర్వహించవలసి ఉండగా శనివారం 2వేల మందిని పరీక్షించినట్టు వైద్య సిబ్బంది తెలిపారు. వారిలో 200మందికి రాపిడ్ టెస్ట్‌ల్లో పాజిటివ్ వచ్చిందన్నారు. వారి రక్త నమూనాలను అమలాపురం ప్రభుత్వాసుపత్రిలో పరీక్షించి రోగ నిర్ధారణ చేస్తామన్నారు. అవసరమైన వారికి వైద్యం చేస్తామన్నారు. రూ.6వేలు ఖర్చయ్యే వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తున్నామని, గ్రామంలో అందరూ ఈ పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారులు చెబుతున్నారు. హెపటైటిస్-సీ వైరస్ వల్ల కలిగే లివర్ వ్యాధి అని వైద్యాధికారిణి లిఖిత అన్నారు. రక్తం ద్వారా వ్యాపించే ఈ వ్యాధి కాలేయ కేన్సర్‌కు దారితీస్తుందన్నారు. ఇంజెక్షన్లు, మాదకద్రవ్యాల వినియోగం, సురక్షితం కాని వైద్య పద్ధతులు, తిరునాళ్ళలో పచ్చబొట్లు వేయించుకోవడం, బహుళ భాగస్వాములతో లైంగిక సంపర్కం ఈ వ్యాధికి కొన్ని కారణాలుగా చెప్పారు. ఆలింగనం, ముద్దు, ఆహారం, నీరు ద్వారా ఈ వ్యాధి సోకదన్నారు. ఈ వ్యాధి సైలెంట్ కిల్లర్‌గా వ్యవహరిస్తుందన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధిని పూర్తిగా నయం చేసేందుకు మందులున్నాయని వైద్యాధికారిణి తెలిపారు.

నేటి నుంచి గామన్ బ్రిడ్జిపై వార్షిక మరమ్మతులు

వారం రోజుల పాటు ఒక వైపే వాహన రాకపోకలు

కొవ్వూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు - రాజమహేంద్రవరం మధ్య గోదావరి నదిపై నిర్మించిన నాలుగులైన్ల గామన్ బ్రిడిపై వారం రోజులపాటు వార్షిక మరమ్మతులు నిర్వహించనున్నట్టు టోల్‌ప్లాజా మేనేజర్ రాజీవ్ సింగ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు వైపు వచ్చే దారిలో రెండు వైపులా వచ్చే వాహనాలను అనుమతిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పనులు ఈ నెల 14 వరకు జరుగుతాయన్నారు. ఒకవేళ ఆ తేదీకి పూర్తికాని పక్షంలో మరి కొన్ని రోజులు మూసివేతను పొడిగిస్తామని, దీనికి వాహనదారులు సహకరించాలని కోరారు.

పోలీసుల అదుపులో అత్యాచార నిందితుడు

కరప, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కూతురు వరసైన యువతిపై అత్యాచారం చేసి పరారైన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాకినాడ జిల్లా కరప మండలం వేళంగికి చెందిన మండాది అమ్మాజీ చనిపోయిన తన సోదరి కుమార్తెను చేర దీసి తన ఇంట్లో ఉంచుకుంది. వావివరసలు మరిచిన అమ్మాజీ భర్త శ్రీనివాసు ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆ యువతిని అత్యాచారం చేసి పరారైన విషయం తెలిసిందే. దీనిపై అత్యాచారం కేసు నమోదు చేసిన కరప పోలీసులు శనివారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మరోపక్క బాధితురాలికి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతుందని వారు చెప్పారు.

ఔషధాల చేప
రూ.70వేలు

అంతర్వేది, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం మలినీ ఫిషింగ్ హార్బరులో మత్స్యకారుల వేటలో వలకు చిక్కిన కచిడీ చేప శనివారం వేలం పాట నిర్వహించారు. రూ.70వేలు ధర పలికిన ఈ కచిడీ ఆడ చేప కంటే మొగ చేప అయితే 3 రెట్లు ధర పలుకుతుందని కొనుగోలుదారులు అన్నారు. ఈ చేప పొట్ట భాగాన్ని ఔషధాలకు వినియోగిస్తారని తెలిపారు.



వేలం పాటలో ఉంచిన కచిడీ చేప

స్నేహితులతో కలిసి గోదావరిలో
స్నానానికి దిగి యువకుడి మృతి

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదిలో స్నానానికి దిగిన యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కేదార్లంకలో జరిగింది. పోలీసులు, రెవెన్యూ అధికారుల వివరాల ప్రకారం.. కొత్తపేట మార్కెట్ వీధికి చెందిన రొట్టా దుర్గాప్రసాద్(21) మరో నలుగురు స్నేహితులతో కలిసి కేదార్లంక ఇసుకర్యాంపు సమీపంలో గోదావరిలో స్నానానికి దిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసులు అధికారులు నదిలో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమైంది. మిగిలిన నలుగురు బయటపడారు. కేదార్లంక ర్యాంపు వద్ద విచ్చలవిడిగా ఇసుక తవ్వేయడం వల్ల ఏర్పడ్డ గుంతల్లో దుర్గాప్రసాద్ గల్లంతై చనిపోయాడని ఆరోపిస్తూ కొత్తపేటకు చెందిన కుటుంబీకులు, బంధువులు మృతదేహం వద్ద ధర్నా నిర్వహించారు. న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. సంఘటనా స్థలాన్ని మండపేట సీఐ దొరరాజు, అంగర ఎస్ఐ రవికుమార్, గ్రామ వీఆర్వో వెంకటేశ్వరరావు పరిశీలించారు. ధర్నా చేస్తున్న బాధిత కుటుంబీకులు, బంధువులతో చర్చలు జరిపారు.



కేదార్లంకలో గోదావరి నుంచి దుర్గాప్రసాద్ మృతదేహాన్ని బయటకు తీసుకువస్తున్న దృశ్యం

పింఛను సొమ్ములు దుర్వినియోగం

సొంతానికి వాడుకున్న పెనుమళ్ల వెల్ఫేర్ అసిస్టెంట్
పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీడీవో
ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం

కరప, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాజులూరు మండలం పెనుమళ్ల గ్రామంలో వెల్ఫేర్ అసిస్టెంట్ పింఛను సొమ్ములను దుర్వినియోగం చేసిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామంలోని లబ్ధిదారులకు పింఛను అందించడానికి వెల్ఫేర్ అసిస్టెంట్ ధనరాజు ఈ నెల 1వ తేదీన రూ.2.24లక్షల నగదు తీసుకున్నాడు. అయితే ఆ సొమ్ములను పింఛనుదారులకు పంపిణీ చేయకుండా సొంతానికి వాడుకున్నట్టు తెలిసింది. విషయం బయటకు పొక్కకుండా కొంతమంది స్థానిక నాయకులు ప్రయత్నించినా పింఛనుదారుల ఆందోళనతో కాజులూరు ఎంపీడీవో రాంబాబు గొల్లపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని పై స్థానిక సచివాలయ కార్యదర్శి జలాల్‌ను వివరణ కోరగా పింఛను సొమ్ము దుర్వినియోగం వాస్తవమేనన్నారు. అయితే ఈనెల 3వ తేదీ రాత్రి ఎస్ఐ సమక్షంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కొంత నగదును తిరిగి చెల్లించారని, వాటిని పింఛనుదారులకు పంపిణీచేయడం కూడా జరిగిందని వివరించారు. అందుబాటులో లేక పింఛన్లు తీసుకోని లబ్ధిదారుల సొమ్ము ఇంకా రూ.38వేలు వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద ఉందని, శనివారం సెలవు కావడంతో సోమవారం చెల్లించేలా అతడి వద్ద నుంచి రాతపూర్వక హామీ తీసుకున్నట్టు కార్యదర్శి పేర్కొన్నారు.

భార్య కాపురానికి రాకపోవడంతో
భర్త అదృశ్యం



వీరాంజనేయులు

కిర్లంపూడి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై శనివారం కాకినాడ జిల్లా కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడకు చెందిన ఓ.వీరాంజనేయులతో కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన కసిరెడ్డి శివరామకృష్ణ కుమార్తె గనిలక్ష్మితో వివాహమైంది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. గత కొంతకాలంగా వీరాంజనేయులు, భార్య గొడవలు పడుతున్నారు. ఈనెల 4వతేదీన వీరాంజనేయులు కిర్లంపూడిలోని అత్తగారింటికి వచ్చి భార్యను కాపురానికి రమ్మని అడగ్గా తాను రానని చెప్పడంతో గొడవ పెద్ద మనుషుల మధ్య పెట్టారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో వీరాంజనేయులు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అయితే వీరాంజనేయులు కాకినాడ రాకుండా కనపడకుండా పోయినట్టు అతడి తల్లి రాజేశ్వరి కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వీరాంజనేయులు ఆచూకీ తెలిసిన వారు జగ్గంపేట సీఐ 9440796529, 9440904834 నెంబర్లలో తెలియజేయాలని కోరారు.

పిడుగుపాటుకు గేదె మృతి



కోటనందూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుకు గేదె మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లా కోటనందూరు మండలం ఎల్‌డిపేట గ్రామంలో జరిగింది. శనివారం భారీ వర్షం కురిసి పిడుగుపడగా పొలంలో ఉన్న నెర్సిపూడి గంగరాజుకు చెందిన గేదె చనిపోయింది.

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

జనసేన నేతలకు తప్పిన ప్రమాదం

శంఖవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): తుని నుంచి చేబ్రోలు వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికుల వివరాల ప్రకారం.. తుని చెందిన జనసేన నేతలు చేబ్రోలులో ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనకు హాజరయ్యేందుకు వెళ్తుండగా కత్తిపూడి శివార్లలో కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్లింది. ఎవరికీ గాయాలు కాలేదు. విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



ధవళేశ్వరంలో జగ్జీవనరామ్ జయంతి దృశ్యం





సూర్యారావుపేటలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గోకవరంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మహనీయుడు బాబూజీ

» నన్నయ వర్సిటీ వీసీ ప్రసన్నశ్రీ
» మాజీ ఉప ప్రధాని జయంతి
» ఘనంగా నివాళులర్పించిన పలువురు నాయకులు, అధికారులు



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఎస్పీ చెంచిరెడ్డి

దివాన్‌చెరువు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఏసమస్యనైనా అధిగమించగలమన్న దృఢ సంకల్పంతో దేశ చరిత్రలో తనదైనముద్రవేసుకున్న మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని శనివారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నయ వర్శిటీలో ఆయన చిత్రపటానికి వీసీ ప్రసన్నశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాబూజీ ఎన్నో పదవులు అధిరోహించి వాటికి వన్నె తీసుకువచ్చారన్నారు. ఆయన హయాంలోనే నాగార్జునసాగర్, నిర్మాణం జరిగిందని తెలిపారు. బాబూజీగా ప్రసిద్ధికెక్కిన జగ్జీవన్‌రామ్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మహనీయుల జీవితచరిత్రలను తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థులకు బోధిస్తూ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే దివాన్‌చెరువులో జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్‌రామ్, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం బాబూజీ చేసిన కృషిని వివరించారు. అలాగే పాతతుంగపాడు, నామవరం, కొండగుంటూరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలకు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి విచ్చేసి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, ఉప ప్రధానిగా దేశసేవకు అంకితమైన బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండగుంటూరులో నివాళులర్పిస్తున్న రుడా చైర్మన్ బీవీఆర్

రాజమహేంద్రవరం (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ(ఏఆర్) ఎల్.చెంచి రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం లోనే కాకుండా స్వరాజ్యం సిద్ధించిన తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తివంతమైన సేవలందించారని కొనియాడారు. తన జీవితాన్ని సమసమాజ స్థాపనకు అంకితం చేశారన్నారు. నేటి తరం ఆయన బాట లో పయనించి బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ బి.రామకృష్ణ, ఏఆర్ డీఎస్పీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: మండలంలోని సూర్యారావుపేటలోని డాక్టర్ వడయార్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వైఏ వడయార్, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడయార్ ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ స్వాతం త్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా జగజ్జీవన్‌రామ్ దేశానికి ఎనలేని సేవలందించారంటూ కొనియాడారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాజేష్, పల్లేటి కృపానందం, సముద్రాల రాంబాబు, పచ్చిపులుసు రాంబాబు, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. పరిజల్లిపేటలో జగ్జీవన్‌రామ్, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు జనసేన పార్టీ నా సేన కోసం నావంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధవళేశ్వరం: బొమ్మూరు, ధవళేశ్వరంలో జరిగిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాలకు టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిరామ్‌కిరణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధవళేశ్వరం ఇందిరా కాల నీ, పాత పేటలలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొడమంచలి సూర్య, తా తపూడి ఆనంద్, ఆధ్వర్యంలో, బొ మ్మూరు అరుంధతి పేటలో అనం తపు గోపి, యార్లగడ్డ సునీల్ ఆధ్వ ర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల రవిరామ్‌కిరణ్ మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా, స్వాతం త్ర సమర యోధుడిగా, రాజకీయవేత్తగా జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమాల్లో మచ్చేటి శివసత్యప్రసాద్, కామిని ప్రసాద్‌చౌదరి, ఎమ్మార్పీఎస్ నాయకుడు ముమ్మిడివరపు చినసుబ్బారావు మాదిగ, కొత్తపల్లి ప్రసాద్, పి.సురేష్, భీమరశెట్టి రమేష్, పం దూరి అప్పారావు, తలారిమూర్తి, ఆళ్ళ ఆనందరావు, ఫొరోజు మాణిక్యాలరావు పాల్గొన్నారు.



దివాన్‌చెరువులో బాబూజీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల

రాజమహేంద్రవరం కల్చరల్: స్థానిక సిమెట్రీపేట జంక్షన్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సూరి నాయకత్వంలో జరిగిన కార్యక్రమానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.సంజీవరావు ముఖ్య అతిథిగాను, కళ్యాణ్ డెంటల్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కళ్యాణ్ విశిష్ట అతిథిగా విచ్చేసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ కళ్యాణ్ పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్‌చార్జి తోలేటి రాంప్రసాద్,నైరాలు రామ్మోహన్, రాచర్ల సుధ, కోడి రవితేజ,పెద్దబ్బు, ముప్పిడి రాజు పాల్గొన్నారు. స్థానిక చర్చిపేట సెంటర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ ఎంపీ మార్గాని భరత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యుడిగా వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో రుడా మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, నక్కా శ్రీనగేష్, కాటం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: సీతానగరం పంచాయతీ సమీపంలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సీనియర్ రాజకీయ నాయకుడు పెందుర్తి దేవదాసు, బీజేపీ మండలాధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, మద్దాల కొండలరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషిచేసిన సంఘ సంస్కర్త జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.రామ్‌కుమార్, కాండ్రేగుల సూర్యప్రకాశం, బాలయోగి, సర్పంచ్ కోండ్రపు ముత్యాలు, రంగా శ్రీను, లాలు తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కాపవరం, బలభద్రపురం గ్రామాల్లో ఆయన శిలావిగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. కేకు కట్ చేసి కూటమి నేతలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేతలి సుమ, సర్పంచ్ బుంగా రామారావు, ఎన్‌వీ సుబ్బారెడ్డి, కొట్టు సత్తిబాబు, రెడ్డి శ్రీనివాసరావు, ఇందల వీరబాబు, మల్లిడి అబ్బాయిరెడ్డి, ఎస్ఐ రవిచంద్రకుమార్ పాల్గొన్నారు. బిక్కవోలు ఎంపీ డీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారిణి కె.విజయకుమారి బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎం పీడీవో వి.శ్రీనివాస్. పరిపాలనాధికారి రత్నకుమార్, మంగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక రాతి చెరువుపేటలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

కడియం: కడియంలో కొల్లి రవలిన్‌బాబు నేతృత్వంలో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, నాయకులు వెలుగుబంటి నాని, గిరజాల బాబు, బొర్సు సుబ్రహ్మణ్యం, గుత్తుల హరిప్రసాద్, దాసరి ముత్యం, చిలుకూరి నాగేశ్వరరావు, గ్రీన్ లాండ్ బాబి, సీఐ ఏ వెంకటేశ్వరరావు పాల్గొని జగజ్జీవనరామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. జేగురుపాడులో సర్పంచ్ యాదల స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెనుమాక షాలేమురాజు, డి.జయరాజు, గంటి స్వామిప్రసాద్, సాకా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. మురమండలో జరిగిన కార్యక్రమంలో పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, ప్రత్తిపాటి రామారావుచౌదరి, దిగుమర్తి సుబ్బారావు పాల్గొన్నారు. దామిరెడ్డిపల్లి కార్యక్రమంలో ముద్రగడ జమీ, రంపం గోపాలకృష్ణ, ఎంపీటీసీ విత్తనాల సాయి, బుడ్డిగ పండు, ధర్మాసనం శివ తదితరులు పాల్గొన్నారు.



అనపర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

రంగంపేట: మండలంలోని నల్లమిల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకుడు కొండేపూడి బంగారయ్య, స్కిన్నర్ డార్లెన్ డైరెక్టర్ ముప్పిడి జాన్‌డీన్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాన్‌డీన్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నూ, స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ బాబూజీ సేవలందించారని, అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. గోవిందరాజాపురంలో ఆది జాంబవ మహర్షి అరుం ధతి సేవా సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఆయన సేవలను మాదిగ న్యాయవాదుల సంఘం నాయకుడు గెడ్డం చిట్టిరాజు కొనియాడారు. అలాగే వడిశలేరు, రంగంపేట, జి.దొంతమూరు, ఈలకొలను, పెదరాయవరం తదితర గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు.

గోకవరం: మండలంలోని గోకవరం, అచ్చుతా పురం, వెదురుపాక, కొత్తపల్లి, కామరాజుపేట, తంటికొండ గ్రామాలతోపాటు, ఆర్‌అండ్‌ఆర్ కాల నీలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహా లకు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దళిత రిజర్వే షన్లకు కాపలాదారుడిగా వ్యవహరించిన నాయ కుడు బాబూజీ అని కొనియాడారు. హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు.

అనపర్తి: అనపర్తిలోని బాబూ జగ్జీవన్‌రామ్ నగర్‌లోని దళిత నాయకుడు నూతిక బాబూరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విచ్చేసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల న్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తమలంపూడి సుధాకర రెడ్డి, సత్తి దేవదానరెడ్డి, కర్రి వెంకట రెడ్డి, ఎస్ఆర్‌కె ప్రసాదరెడ్డి, బెండ మూరి రాజు, నల్లమిల్లి గోవిందరెడ్డి, మేడపాటి అన్నవరం పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం 49వ డివిజన్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ స్మారక భవనాన్ని ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. అలాగే తన సొంత నిధులతో 14వ డివిజన్ శారదానగర్ వాటర్ ట్యాంక్ వద్ద, 31వ డివిజన్ చింతలపేటలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను వాసు ఆవిష్కరించిన నివాళులర్పిం చారు. అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు జగ్జీవన్‌రామ్ అని ఆయన అన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, బుడ్డిగ రాధ, రాచపల్లి ప్రసాద్, దుత్తరపు గంగాధర్, చాపల చిన్నరాజు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసు

కోరుకొండ: మండలంలోని కణుపూరు గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడన్నారు. బుచ్చింపేట గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జనసేన కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూజీ అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బుచ్చింపేటలో చీరలు పంపిణీ చేస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

2లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

» సివిల్ సప్లై జిల్లా మేనేజరు రాధిక
» పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



కుతుకులూరులో ధాన్యం తేమ మిషన్‌ను పరిశీలిస్తున్న రాధిక, ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రబీలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా మరో 50వేల మెట్రిక్ టన్నులు అదనంగా పెంచాలని జేసీ ప్రభుత్వానికి నివేదించారని సివిల్ సప్లై జిల్లా మేనేజరు రాధిక తెలిపారు. శనివారం కుతుకులూరులో రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొల్లు హేమ తులసి అధ్యక్షతన జరిగిన సభలో రాధిక మాట్లాడుతూ ఖరీఫ్‌లో 2లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యమిచ్చి 2.40లక్షలకు పెంచారని, లక్ష్యానికి మించి కొనుగోలు చేశామన్నారు. జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. రైతులకు అవసరమైన గోనె సంచులు సిద్ధంగా ఉంచామని, ధాన్యం తరలించే వాహనాలకు జీపీఎస్ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. రైతులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ధాన్యం అమ్మకానికి సంబంధించి పలు సేవలను పొందే వీలును ప్రభుత్వం కల్పించిందని డీఎం రాధిక పేర్కొన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఏఒక్క రైతు నష్టపోని విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి 24గంటల్లో రైతుల ఖాతాల్లోకి సొమ్ములు జమ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ఈస్ట్రన్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకరరెడ్డి, డీసీ వెంకట సుబ్బారెడ్డి, సత్తి దేవదానరెడ్డి, తిరుమలరెడ్డి, కర్రి చిన్నారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, తమలంపూడి సూర్రెడ్డి, సోమరాజు, స్వామి, తాతారెడ్డి పాల్గొన్నారు.

కోరుకొండ: మండలంలోని బొల్లేద్దుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు కావాల్సిన పరికరాలు, ధాన్యం ఖర్చులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామన్నారు.రైతులు రాజులా బతికేలా రైతు కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ మల్లికార్జునరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కడియం: మండలంలోని గుబ్బలవారిపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఎంఆర్ పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గిట్టుబాటు ధర కల్పించిందని, రైతులకు కావలసిన ధాన్యం సంచులు, పరికరాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి నాని, ప్రత్తిపాటి రామారావుచౌదరి, దేవళ్ల రామ్మోహనరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి రాధిక, తహసీల్దారు సునీల్‌కుమార్, ఏవో ద్వారకాదేవి, ఎంఎస్‌వో ప్రభాకర్ పాల్గొన్నారు.



పాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రసాద్



బొల్లేద్దుపాలెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

11న కలెక్టరేట్ వద్ద బీసీ సమర భేరి

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్రసేన

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయల వద్ద బీసీ సమరభేరి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేన అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణనను గత సీఎం జగన్ చేయించారని, కాని వాటిని బహిర్గతం చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారని చెప్పారు. అటుపై అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు వద్ద ఆ రిపోర్ట్ ఉన్నప్పటికీ వాటిని బయట పెట్టడం లేదన్నారు. దీని వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు కలిసి రాజ్యాధికారం సాధిస్తామన్నారు. కాన్షిరాం ఆశయ సాధనకు బెహన్‌జి మాయవతి నాయకత్వంలో బీసీపీ పనిచేస్తోందన్నారు. 11న కలెక్టరేట్ వద్ద జరిగే సమరభేరి కార్యక్రమంలో బీసీ సోదరులు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్, ఇన్‌చార్జి పరమట గణేశ్వరరావు, నిడదవోలు, రాజమండ్రి రూరల్, రాజానగరం, కొవ్వూరు మండలాల అధ్యక్షులు బి.మునేంద్ర, కొండపల్లి సూరిబాబు, కొల్లేటి అబ్బులు, ఆనందరావు, నాయకులు కొంకి రమేష్, నక్కావెంకటరత్నం పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ స్పాట్ కేంద్రంలో మజ్జిగ వితరణ



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా పత్రాలను దిద్దే ఉపాధ్యాయుల దాహార్తిని తీర్చేందుకు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద మజ్జిగ వితరణ చేయడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. శనివారం యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లోని ఎస్ఎస్‌సీ స్పాట్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఏ.షరీఫ్, జిల్లా సహాధ్యక్షురాలు విజయగౌరి, కోశాధికారి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు, ప్రాంతీయ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయాలి

హౌసింగ్ డీఈఈ వెంకటేశ్వరబాబు



బిక్కవోలులో మాట్లాడుతున్న డీఈఈ వెంకటేశ్వరబాబు

బిక్కవోలు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని గృహనిర్మాణ శాఖ డీఈఈ ఆర్. వెంకటేశ్వరబాబు లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా బిక్కవోలులో శనివారం ఆయన అసంపూర్తి ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 9 లేఅవుట్స్ వున్నాయని ఇందులో 1961 మందికి ఇళ్లు మంజూరు చేయగా 520 మంది ఇళ్లు నిర్మించుకున్నారని మిగిలిన వారు త్వరగా నిర్మించుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు, బీసీలకు రూ.50 వేలు ప్రభుత్వం అదనంగా ఇస్తోందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.విజయకుమారి, తహశీల్దార్ సత్యకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఈ వనమయ్య పాల్గొన్నారు.

శ్రీరంగపట్నంలో రక్తదాన శిబిరం



కోరుకొండ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరంగపట్నంలో శనివారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా రక్తదానం ఏర్పాటు చేశారు. కోఆపరేటివ్ బ్లడ్ డోనర్స్ సహాయంతో రక్తదాన శిబిరంతోపాటు ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎన్నో జీవితాలు కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ విజయకృష్ణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సీహెచ్ సునీత, పి.సంతోష్, డి.సత్యనారాయణ, చిన్ని పాల్గొన్నారు.

క్రమ శిక్షణతోనే విజయాలు సొంతం

రాజానగరం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ పాటిస్తే జీవితంలో విజయాలు సొంతం చేసుకోవచ్చని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం సలహాదారు, వ్యూహకర్త శిశిర్ సాహ పేర్కొన్నారు. జీజీయూ ప్రాంగణంలోని కళాశాలల అధ్యాపకులు, ఆచార్యులకు సక్సెస్ మంత్ర అనే అంశంపై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ వైస్ చాన్సలర్ కేవీబీ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాహ మాట్లాడుతూ మనం ఆచరించే క్రమశిక్షణ విజయాలను సొంతం చేసుకునేందుకు దోహదపడుతుందన్నారు.జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలతో నిరాశ చెందకుం డా దానిని ఒక అవకాశంగా విజయపథం వైపు పయనించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చే యాలన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ పీఎంఎంఎస్ శర్మ, డైరెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, టీవీ ప్రసాద్, ప్రిన్సిపాల్స్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు శ్రీరామనవమి ఉత్సవాలకు ఎంపీ పురందేశ్వరి హాజరు

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఈనెల 6న శ్రీరామనవమి సందర్భంగా ఏవీ అప్పారావు రోడ్డు రామాలయం సెంటర్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారని ఎంపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం క్వారీ మార్కెట్ సెంటర్లోని జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు. ఇక్కడే పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రాజానగరం మండలం వెలుగుబందలో జరిగే శ్రీ రామ నవమి ఉత్సవాల్లో పాల్గొంటారు. సాయంత్రం రాజమహేంద్రవరం పుష్కరఘాట్ వద్ద శ్రీరామ శోభాయాత్రలో ఎంపీ పురందేశ్వరి పాల్గొంటారని ఎంపీ కార్యాలయం పేర్కొంది.

అశోక చక్రవర్తి జయంతి

కడియం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): వేమగిరి బుద్ధ విహార్‌లో మహోదయ ఆధ్వర్యంలో శనివారం అశోక చక్రవర్తి జయంతి కార్యక్రమం జరిగింది. అశోక విగ్రహం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహోదయ మాట్లాడుతూ అశోకుడు 90 లక్షల చదరపు మైళ్ల భూభాగాన్ని పరిపాలించారన్నారు. కార్యక్రమంలో మహనీయుల సాధన సమితి అధ్యక్షుడు బద్వేలు గురుమూర్తి, న్యాయవాది బాబ్జి, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి విద్యాసంస్థల్లో మార్పులు

రాజమహేంద్రవరం కల్చరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆంధ్ర కేసరి యువజన సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం నడుపుతున్న విద్యా సంస్థల్లో పలు అభివృద్ధి పనులు నిర్వహించాలని సమితి నిర్ణయించింది. సమితి అధ్యక్షుడు విశ్వనాథం భాస్కరరామ్ అధ్యక్షతన సమితి అనుబంధ సంస్థల సమావేశం శనివారం ఏకేసీ రోటరీ హాల్లో జరిగింది. సమితి గతంలో చేసుకున్న కొన్ని లీజు వ్యవహారాలను రద్దు చేయాలని, తీర్మానం చేశారు. పేదలకు అందుబాటులో ఉండే విధంగా విద్యాసంస్థల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని తీర్మానించారు. సమితి ప్రధాన కార్యదర్శి సీపీ రెడ్డి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. సమితి గౌరవాధ్యక్షుడు రౌతు సూర్యప్రకాశరావు, డిగ్రీ, జూనియర్ కళాశాలల చైర్మన్లు మద్దూరి శివ సుబ్బారావు, జెట్టి ప్రసాదరావు, మాదిరాజు శ్రీనివాస్, కె.అనూరాధ పాల్గొన్నారు.


సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: రాబిన్‌హుడ్
సూర్యమినీ	: ఏ మైన్ క్రాఫ్ట్ మూవీ
సూర్యప్యాలస్	: ఆర్య-2
స్వామి	: కోర్ట్
శివజ్యోతి	: రాబిన్‌హుడ్
అనుశ్రీ(సాయికృష్ణ)	: వీర ధీర శూర
రాజా	: ----
ఊర్వశి	: ఎల్2 ఎంపురాన్
రంభ	: శారీ
మేనక	:28సి
అప్సర	: మ్యాడ్ స్క్వేర్
కుమారి	: ఆర్య-2
అశోక	: మ్యాడ్ స్క్వేర్
వీఎస్ మహల్(నామవరం)	: మ్యాడ్ స్క్వేర్
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: మ్యాడ్ స్క్వేర్
వెంకటసూర్య(కడియం)	: మ్యాడ్ స్క్వేర్
సత్యగౌరి (అనపర్తి)	: వృషభ, శివాజ్ఞ
సూర్యశ్రీ (అనపర్తి)	: మ్యాడ్ స్క్వేర్
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: ఆర్య-2
రామకృష్ణ(కోరుకొండ)	: ----
గీతాసినిమాస్ (సీతానగరం)	: ----
శ్రీనివాస (గోకవరం)	: దిల్‌రూబా
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: కోర్ట్
లలితామహల్(రంపచోడవరం)	: ---
నవయుగ(చింతూరు)	: ----

ఆంధ్రజ్యోతి





8
ఒక ఊరు 19 ఆలయాలు
ఖండవల్లిలో వీధివీధినా రాములోరు


ఆంధ్రా భద్రాద్రి గొల్లలమామిడాడలో ఆలయ శిఖరం.. సీతారాముల ఉత్సవ విగ్రహాలు



అందరి బంధువయా.. భద్రాచల రామయ్యా!
నేడు రాములోరి కల్యాణం
గొల్లలమామిడాడ ముస్తాబు

అందరి బంధువయా.. భద్రాచల రామయ్య.. ఆదుకునే ప్రభువయ్యా..మా అయోధ్య రామయ్య.. రాములోరంటే గ్రామాల్లో ఒక సెంటిమెంట్.. నిత్యం ఆయన సేవలోనే తరిస్తారు.. కొలుస్తారు.. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.. సీతారాముల కల్యాణం చూతము రారండి.. అంటూ భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడలో దశాబ్దాల తరబడి సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. మన రాష్ట్రంలోనే ఒంటిమిట్ట తర్వాత అంతటి ప్రాచుర్యం పొందిన అతి పెద్ద రామాలయం ఇదే. ఆంధ్రా భద్రాద్రిగా పేరుగాంచిన ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. తూర్పు, పశ్చిమ దిశల్లో అత్యంత ఎత్తయిన గోపురాలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. రామాయణ, భాగవతాల్లోని అపురూప ఘట్టాలతో మనోహరంగా తీర్చిదిద్దిన శిల్పాలు అద్భుతంగా కనిపిస్తాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం కోదండరాముడి ఆలయంలో జరిగే కల్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేశారు. వివాహం కానివారు స్వామి వారి పెళ్లి తలంబ్రాలు శిరస్సుపై ధరిస్తే కల్యాణం జరుగుతుందని..సంతానం లేని దంపతులు తలంబ్రాల బియ్యాన్ని క్షీరాన్నంగా చేసుకుని భుజిస్తే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం.కలెక్టర్,ఎస్పీలు కుటుంబ సమేతంగా విచ్చేసి ముత్యాల తలంబ్రాలు అందించడం ఆనవాయితీ. ఆదివారం కల్యాణం, సోమవారం సుప్రభాత సేవ,నిత్య పూజ, తీర్థగోష్టి, 8వ తేదీన శేషవాహనంపై స్వామి వారి బ్రహ్మోత్సవం,10న స్వామి వారి పుష్కరిణి వద్ద వసంతోత్సవం, చక్రస్నానాలు, 11న నిత్యార్చన, ఉయ్యాల సేవ, శ్రీపుష్పయాగం నిర్వహిస్తారు. - కాకినాడ/ఆంధ్రజ్యోతి


ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 9.5 అడుగుల నీటిమట్టం

అమలాపురం శివారులో ఇలా..

గోదారీ.. నీరేది!

కాలువలకు నీరు కట్టేస్తే.. గొంతు తడిపేది కన్నీళ్లే!

తూర్పుగోదావరి.. పేరులోనే గోదావరి.. ఎందుకంటే.. జిల్లాకు జీవం గోదావరి.. ఆ గోదారే లేకపోతే ఈ ప్రాంతమంతా ఎడారే.. ఆ నాడు కాటన్ మహాశయుడు గోదావరిపై బ్యారేజీ నిర్మించి గోదావరి జిల్లాల రైతులకెంతో మేలు చేశాడు. అందుకే నేటికీ కాటన్‌ను జిల్లావాసులు దేవుడిగా కొలుస్తారు. గోదావరి ద్వారా ప్రతి ఏటా వేలాది టీఎంసీల నీరు మనకు లభిస్తున్న సంగతి తెలిసిందే.అందులో కొద్దిశాతం కూడా మనం వినియోగించుకోలేకపోతున్నాం. తీవ్ర నీటి ఎద్దడితో కొట్టుమిట్టాడుతున్నాం. నేటికీ ఈ పరిస్థితుల్లో మార్పురాలేదు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా తాగునీటి ఎద్దడి ఉందంటే నిర్లక్ష్యమే కారణం..

(రాజమహేంద్రవరం/ అమలాపురం - ఆంధ్రజ్యోతి)

రానున్న రెండు నెలలు ప్రజలు తాగు, సాగునీటి ఎద్దడిని ఎదుర్కొనాల్సిన పరిస్థితులు ఉత్పన్నం కానున్నాయి. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పటికీ శివారు భూములకు దాళ్వాకు అవసరమైన సాగునీరందని కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. నీటి ఎద్దడిని అధిగమించడానికి జలవనరులశాఖ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన మేర ప్రయోజనాలు చేకూర్చడంలేదు. డ్రెయిన్లలో క్రాస్‌బండ్లు ఏర్పాటు చేసి శివారు ప్రాంత భూములకు నీరందించాలని కోనసీమ కలెక్టర్ ఇప్పటికే ఇరిగేషన్, డ్రెయిన్ల అధికారులకు ఆదేశాలిచ్చారు.ఆ దిశగా వారు ప్రయత్నాలు చేస్తున్నారు. సాధారణంగా రబీ సీజన్‌తోపాటు మంచి నీటి అవసరాలు, చెరువులకు సుమారు 120 టీఎంసీలు అంచనా వేస్తారు. ఇప్పటివరకూ 103 టీఎంసీల నీటిని వాడారు.11,300 క్యూసెక్కుల నీటిని ఒక టీఎంసీగా పరిగణిస్తారు. మరో పది రోజుల పాటు కాల్వలకు నీరిస్తారు. ఈలోపు పంట అవసరాలు, మంచినీటి అవసరాలు, చేపల చెరువులకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులు ఆదేశాలు జారీచేశారు. అయితే నీరు కాల్వలకు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో మంచినీటి ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నీరు నింపే పరిస్థితి లేదనేది ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజల ఆవేదన. కోనసీమ

16 నుంచి నీరు బంద్

ధవళేశ్వరం కాటన్ బ్యారేజి నుంచి వివిధ ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లే డెల్టా కాలువలను ఈనెల 16న మూసివేయనున్నారు. ప్రతి ఏటా రబీ సీజన్ ముగిసిన తర్వాత మంచినీటి అవసరాలకు నీటిని ఇచ్చి కాలువలకు నీటి విడుదల నిలుపుదల చేస్తారు. అనంతరం కాలువల ఆధునీకరణ పనులు చేస్తారు. జూన్ 1వ తేదీన కాలువలు తెరిచే అవకాశం ఉంది.

బ్యారేజీ వద్ద నీటిమట్టం ఇలా

ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో తూర్పు డెల్టాలో 2,64,533 ఎకరాలు, కోనసీమ (సెంట్రల్ డెల్టా)లో 1లక్షా 72వేల ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 4 లక్షల 60వేల ఎక రాలు ఆయ కట్టు ఉంది.రబీ సీజన్ డిసెంబర్‌లో మొదలైంది. పూర్తిగా నాట్లు పడేసరికి జనవరి దాటేసింది. ఈ నేపథ్యంలో కొంతనీటి సమస్య ఉంది. వాస్తవానికి నవంబర్ 1న రబీ సీజన్ మొదలయ్యేటట్టు ప్లానింగ్ ఉంటే రబీకి నీటి సమస్య ఉండదు. ప్రస్తుతం సీలేరు నుంచి 8 వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. తూర్పు డెల్టాకు 3 వేల క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 2 వేల క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 5,300 క్యూసె క్కులు విడుదల చేస్తున్నారు. పోలవరం స్పిల్‌వే వద్ద సుమారు 20 టీఎంసీల వరకూ నీరు ఉన్నట్టు చెబుతున్నారు. దీంతో ఈ సీజన్‌కు పెద్దగా నీటి సమస్య ఉండదని ఇరిగేషన్ ఎస్ఈ కె.గోపీనాథ్ తెలిపారు. ఇదిలా ఉండగా ధవళేశ్వరం బ్యారేజీ నీటిమట్టం ప్రస్తుతం 9.5 అడుగులు ఉంది. గతేడాది ఇదే సమయానికి కేవలం 6.05 అడుగులు మాత్రమే ఉంది. గతేడాది కంటే ఈసారి బాగుందని లెక్కలు చెబుతున్నాయి.

- మరో పది రోజుల్లో నీరు బంద్
- కాలువలు కట్టేస్తున్నట్టు ప్రకటన
- నేటికీ నిండని చెరువులు
- కళతప్పిన జలాశయాలు
- శివారుకు అందని సాగునీరు
- ప్రస్తుత నీటిమట్టం 9.5 అడుగులు
- గతేడాది ఇదే రోజు 6.5 అడుగులు
- 239 టీఎంసీలు వినియోగం
- సముద్రంలోకి 4114 టీఎంసీలు

సముద్రంలోకి వేలాది టీఎంసీలు

గతేడాది జూన్ నుంచి ఇప్పటి వరకూ ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 4114 టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వదిలేయాల్సి వచ్చింది. కేవలం 239 టీఎంసీల నీరు మాత్రమే వినియోగించాం. ఒక టీఎంసీ అంటే 11,300 క్యూసెక్కులు నీరు.ఒక టీఎంసీ నీటిని వదిలితేనే మన డెల్టా కాలువలు కళకళలాడిపోతాయి. అలాంటిది వేల టీఎంసీల నీటిని వినియోగించుకుంటే గోదావరి జిల్లాలతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. అందుకే పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. గత వైసీపీ నిర్లక్ష్యం చేసినా.. ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడు పోలవరం పనులు వేగవంతం చేశారు.

జిల్లా పరిధిలోని నాలుగు మునిసిపాలిటీలు, 22 మండలాల పరిధిలో 220కు పైగా గ్రామాలు ఉండగా వాటిలో సముద్రతీర ప్రాంతాల ప్రజలకు తాగునీరందని పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏప్రిల్, మే, జూన్ 15 వరకు ట్యాంకర్ల ద్వారా శివారు ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయడానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.కలెక్టర్ ఆమోదం తరువాత వీటికి నీటిని సరఫరా చేయనున్నారు.

ఆ మూడింటికి నీటి ఎద్దడి తప్పదా!

సామర్లకోట : సామర్లకోట గోదావరి కాలువకు గత రెండు రోజులుగా నీటి విడుదల తగ్గింది. దీంతో సాగు, తాగునీటికి ఆందోళన చెందుతున్నారు. సామర్లకోట,పెద్దాపురం మునిసిపాలిటీల ప్రజలకు తాగునీటి సరఫరాకు సామర్లకోటలో వేసవి జలాశయం, మహర్షి సాంబ మూర్తి రిజర్వాయర్లు ఉన్నాయి. మహర్షి సాంబమూర్తి రిజర్వాయర్ నుంచే కాకినాడ కార్పొరేషన్ ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తారు.అయితే ఈ జలాశయాల్లో నీటి నిల్వలు అడు గంటితే గోదావరి కాలువ నుంచి జలాలను మళ్లించి నిల్వలు పెంచుతారు. సామర్లకోట గోదావరి కాలువకు రెండు రోజులుగా నీటి నిల్వలు తగ్గిపోవడంతో సామర్లకోటలో ఉన్న రెండు జలాశయాలకు నీటిని మళ్లించలేకపో తున్నారు. ప్రస్తుతం గోదావరి కాలువ నుంచి నీటిని మళ్లించకపోతే రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ ఏడాది జలాశయంలో పూడిక తొలగింపు పనులు చేపడతామని గోదావరి జలాలను జలాశయంలోకి మళ్లించే ప్రక్రియ గత నెల రోజుల పైబడి నిలిపివేశారు. దీంతో గోదావరి కాలువ నుంచి వస్తున్న కొద్దిపాటి జలాలనే నేరుగా ఫిల్టర్‌వాటర్ స్కీమ్‌కు పంపింగ్ చేసి అరకొరగా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు.నీటి అక్రమ వినియోగం నియంత్రించలేకపోవడం వల్ల సామర్లకోట, ఉండూరు, వీకె.రాయపురం, మాధవపట్నం, బోయినపూడి, పిఠాపురం బ్రాంచి కాలువలకు చెందిన ఆయకట్టు పొలాలకు నీటి ఎద్దడి నెలకొంది.తాగునీటి జలాశయాలకు నీటి మళ్లింపు పూర్తిగా నిలిచిపోవడంతో మరో వారం రోజుల్లో సామర్లకోట, పెద్దాపురం మునిసిపాలిటీలు, కాకినాడ నగరపాలక సంస్థల ప్రజలు తాగునీటికి అవస్థలు పడక తప్పదని ఆందోళన చెందుతున్నారు. సామర్లకోట గోదావరి కాలువకు ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఉన్నతాధికారులు 3,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ 60 కిలోమీటర్ల శివారున ఉన్న సామర్లకోటకు చేరేసరికి కేవలం 300 క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉండడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సాగునీటి అవసరాలే అంతంత మాత్రంగా ఉన్న సమయంలో ఇక తాగునీరు మళ్లింపు మరింత కష్టంగా మారనున్నాయి.


అడుగంటిన సామర్లకోట జలాశయం

ఈ సారి ప్రాజెక్టులకు నీటి సమస్య లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఇరిగేషన్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్, ఎమ్మెల్యే వాసు..సమిశ్రగూడెంలో విగ్రహావిష్కరణ చేస్తున్న ఆయన ముని మనవడు అన్షుల్ అభిజిత్

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రాజకీయ నాయకుడిగా, స్వాతంత్య్ర సమరయోధుడిగానే కాకుండా ఒక సంఘ సంస్కర్తగా బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు శ్లాఘనీయమని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం జాంపేట చర్చి గేటు సెంటర్‌లోని విగ్రహానికి శనివారం కలెక్టర్ ప్రశాంతి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్, జేసీ చిన్నరాముడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజశ్రేయస్సును కోరే వ్యక్తిగా జగ్జీవన్‌రామ్ చేసిన కృషిని కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధితో పాటు సామాజిక అసమానతలు అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ వంటి నాయకులు చూపిన బాటలో అడుగులు వేస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు.కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, వెంట్రపాటి వీర్రాజు, రెడ్డి మణేశ్వరరావు, తాళ్లూరి బాబూరాజేంద్ర ప్రసాద్,క్రిష్టాఫర్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

నిడదవోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం సమిశ్రగూడెం అరుంధతీపేటలో బాబూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 9 అడుగుల విగ్రహాన్ని ఆయన మనుమడు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారి మనుమడు డాక్టర్ అన్షుల్ అభిజిత్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో బాబూ యువజన సేవాసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


సీతానగరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జేసీ చిన్నరాముడు చిత్రంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదితరులు

216 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు
జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు

సీతానగరం,ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జేసీ చిన్నరాముడు తెలిపారు.చినకొండేపూడి సొసైటీలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతుల కోసం గిట్టుబాటు ధర కల్పించామని, పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు కావాల్సిన పరికరాలు, ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామన్నారు. అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డీవో కృష్ణనాయక్ మాట్లాడుతూ రైతు కుటుంబాలకు నష్టం కలగకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం ధాన్యం లారీకి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ మల్లికార్జునరావు, ఏవో సూర్య రమేష్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు



బెల్ట్.. తీయరా!



ప్రాణాలతో..ఆటలా!

ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా యువత ఈత విన్యాసాలు మాత్రం ఆగడం లేదు..వేసవి నేపథ్యంలో రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి.. రాజమహేం ద్రవరం పుష్కరఘాట్‌లోని ఈ చిత్రాలే చూడండి.. ఒక యువకుడు పాత రైలు వంతెన పై నుంచి గోదావరిలో దూకుతున్నాడు.. ప్రతి రోజూ ఇటువంటి దృశ్యాలు కోకొల్లలు.. అయ్యా అధికారులు ఒకసారి దృష్టి పెట్టండి.

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

మద్యం వ్యాపారులు నిబంధనలు భేఖాతరు చేస్తున్నారు.. ధరలు పెంచి మందుబాబుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఒక పక్కన ప్రభుత్వం మద్యం ధరలు తగ్గించినా ఫలితం లేకుండా పోతోంది. జిల్లా వ్యాప్తంగా కొన్ని షాపుల్లో అదనంగా రూ.10 వరకూ వసూలు చేయడం గమనార్హం. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం ప్రతీ బాటిల్ మీద సరాసరి రూ.50 వరకూ తగ్గించింది. జిల్లాలో రాజకీయాల ముసుగుతో లిక్కర్ వ్యాపారాల్లో కొనసాగుతున్న అనేక మంది దోపిడీకి పాల్పడుతున్నారు. మరో వైపు మండల యూనిట్‌గా తీసుకుని మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో జిల్లాలో ఎక్కడికక్కడ బెల్ట్ జోరు పెరిగింది. ప్రతి మండలంలోనూ అనధికారికంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. వాస్తవానికి జిల్లాలో 125 అధికారిక మద్యం దుకాణాలు ఉన్నాయి.మండలం యూనిట్ తీసు కుని షాపులు కేటాయించడంతో ప్రస్తుతం అదే ప్రాతిపదికన షాపులు ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కో నియోజకవర్గంలో సుమారు 40 నుంచి 50 వరకూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్టు సమాచారం.పైగా ఇక్కడ ఎంఆర్‌పి కంటే కనీసం రూ.30 అదనంగా అమ్ముతుండడం గమనార్హం. అదికాకుండా అధికారిక మద్యం షాపుల్లో జిల్లాలో చాలా చోట్ల ఎంఆర్‌పి కంటే రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం సిటీలో మాత్రం వసూలు లేవని అధికారులు చెప్పడం గమనార్హం. మరో వైపు జిల్లాలో నాటు సారా ఆగలేదు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలతో పాటు జిల్లావ్యాప్తంగా అనేక చోట్ల నాటు సారా తయారీ,రవాణా, విక్రయం ఇష్టానుసారం సాగుతోంది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం నవోదయం కార్యక్రమంలో చాలా వరకూ మార్పు తెచ్చింది. కానీ గత వైసీపీ ప్రభుత్వం వదిలేసింది. సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ నవోదయం-2ను అమలు చేస్తుంది.

ఈ ఏడాది పలు కేసులు

ఈ ఏడాది జిల్లాలో సారా, బెల్లం ఊట వంటి తయారీదార్లపై 623 కేసులు నమోదు చేసి 473 మందిని అరెస్టుచేశారు. 5133 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 3,36,100 క్వింటాళ్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 27 వాహనాలను సీజ్ చేశారు. 7130 కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు.డీసీఎల్‌కు సంబంధించి 378 కేసులు పెట్టి 382 మందిని అరెస్ట్ చేసి 1294.79 లీటర్లు ఐఎంఎఫ్ఎల్ స్వాధీనం చేసుకున్నారు. 206 .85 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నారు.

- గ్రామాల వారీగా బెల్ట్ షాపులు
- జిల్లాలో సుమారు 200పైనే?
- దుకాణాలకు అనుబంధం
- ధర పెంచి విక్రయాలు
- షాపుల వద్ద రూ.10 అధనం
- బెల్ట్ దుకాణాల వద్ద రూ.30
- పెరిగిన సారా విక్రయాలు
- ఇప్పటి వరకూ 623 కేసులు


రాజమహేంద్రవరంలో విలేకరులతో మాట్లాడుతున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బలభద్రపురంలో క్యాన్సర్‌పై తప్పుడు నివేదిక
ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలో క్యాన్సర్ బాధితుల నిర్ధారణ లెక్కల విషయంలో చాలా తప్పులు ఉన్నాయని..వైద్య ఆరోగ్య శాఖ చాలా నిర్లక్ష్యంగా వ్యహరిస్తోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాట్లాడారు. బలభద్రపురం పరిసర ప్రాంతాల్లో క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్నారని అసెంబ్లీలో తాను ప్రస్తావించగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.అక్కడ వైద్య శిబిరాలు పెట్టి 33 క్యాన్సర్ కేసులు గుర్తించారని చెప్పారు. స్థానిక పీహెచ్‌సీ సెంటర్ రికార్డుల్లో నమోదు చేసిన వాటిని ప్రమాణికంగా తీసుకుని డీఎంహెచ్‌వో నివేదిక ఇచ్చేశారన్నారు.10 వేల మందికి వైద్య పరీక్షలు చేయకుండా ఎలా నివేదికలో లెక్కలు తేల్చేస్తారని ప్రశ్నించారు. రంగరాయ మెడికల్ కళాశాల వారు గ్రామంలో 399 కుటుం బాల్లో 1295 మందికి వైద్య పరీక్షలు చేసి 62 మందికి క్యాన్సర్ నిర్ధారణ చేశారని చెప్పారు. ఇంకా గ్రామంలో 8700 మందికి వైద్యపరీక్షలు చేస్తే వారిలో ఎంతమంది ఉంటారో అనే ఆం దోళన నెలకొందన్నారు. ప్రజలు ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి పెరగడానికి మూలకారణం కనుగొనాలన్నారు. పొల్యూషన్ బోర్డు చైర్మన్ కు ఫిర్యాదు చేశామన్నారు.ప్రజల ఆరోగ్యం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో టీడీపీ అధికార ప్రతినిధి సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,బుల్లిరెడ్డి,రామారావు పాల్గొన్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం



మెరకవీధిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు

బాబూ జగ్జీవన్‌రామ్‌కి ఘన నివాళి

కొవ్వూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కొనియాడారు. శనివారం కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే పట్టణంలోని మెయిన్‌రోడ్డు, మెరక వీధి క్రిస్టియన్‌పేట వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, 30 ఏళ్లపాటు కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో పదవులు అధిరోహించారన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, పెనుమాక జయరాజు, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, క్లస్టర్ ఇన్‌చార్జి పెనుమాక జయరాజు, మద్దిపట్ల మురళీ, కేబీ గాంగేయుడు, కే. సూర్యచంద్రరావు, ఎస్. కాంతారావు, సొంగా సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే దొమ్మేరు, పం గిడిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, పెరుగు పోతురాజు, జనసేన నాయకులు కొప్పాక విజయ్‌కుమార్ పాల్గొన్నారు. కొవ్వూరు 3వ వార్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. గోపాలపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కన్వీనర్ తలారి వెంకట్రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షు డు కంటమణి రమేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, చొటిపల్లి వీరన్న, అలీ, మాసా ఆనంద్, గంధం సాయి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు: డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాలకు అండగా నిలిచారని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం కంసాలి పాలెం, పట్టణంలోని సుబ్బరాజుపేట ప్రాంతాల్లోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి జగ్జీవన్‌రామ్ ఎంతో పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారా యణ, పెన్మెత్స చందు, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యువజన సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని పలు గ్రామాలలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహశీల్దార్ మోహన భారతి ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఇన్‌చార్జి తహశీల్దార్, ఏఎస్‌వో మాట్లాడుతూ అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా జగ్జీవన్‌రామ్ పోరాడారన్నారు. ఆర్ఐ రామకృష్ణ, వీఆర్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు. గజ్జరంలో సర్పంచ్ గండి రాంబాబు ఆధ్వర్యంలో అరుంధతీపేటలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లిపూడి చినరాములు, కొప్పాక గోపి, దున్నా దుర్గారావు, పూలపల్లి చిరంజీవి, అఖిల్, కృష్ణబాబు, నాగేంద్ర, రమేష్, తదితరులు పాల్గొన్నారు. మలకపల్లిలో జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాపాక రాజేశ్వరి, మాజీసర్పంచ్ మద్దిపాటి ప్రకాశరావు, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, ములపర్తి వీరాబ్రు, గెడ్డం బాలు, గెడ్డం జాన్, మెరిపో వీరా బ్రు పలువురు నేతలు పాల్గొన్నారు. పెద్దేవంలోని సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకటారావు, ఉపసర్పంచ్ తోట రామకృష్ణ, కార్యదర్శి సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని గోపాలపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి సువర్ణరాజు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం దుద్దుకూరు, చిన్నాయిగూడెం, యర్నగూడెం, పల్లంట్లలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి కూటమి, ఎంఆర్‌పీఎస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ నేటి యువత జగ్జీవన్‌రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జగ్జీవన్‌రామ్ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా పలు హోదాల్లో 40 సంవత్సరాలపాటు పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీరకుమారి, టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, గద్దే సుబ్రహ్మణ్యం, కరుటూరి శ్రీనివాస్, ఓరుగంటి లక్ష్మీపతిరాజు, కంబాల సత్తిబాబు, పసుపులేటి శివనాగప్రసాద్, ఎంఆర్‌పీఎస్ నాయకులు తాతపూడి సురేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అందులో భాగంగా గోపాలపురంలో మాజీఎంపీటీసీ కూనపం ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గోపాలపురం, భీమోలు, దొండపూడి, వాదాలకుంటలో అన్న సమారాధనలు నిర్వహించారు.

నల్లజర్ల: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు. శనివారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలికిచర్ల, చీపురుగూడెం, మారెళ్లమూడులో కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, వల్లూరి సత్తిపండు, చెల్లు పెదరామన్న, ఎంపీటీసీ రావూరి వెంకట రమణ,కూసంపూడి వెకంటేశ్వరరావు, చెల్లు సుబ్రహ్మణ్యం, మోదుగ సుబ్బారావు, రుద్ర శ్రీను, కొత్తపల్లి హరిబాబు, గుదే సుబ్బారావు, సర్పంచ్ గాలింకి మల్లిక, రాంబాబు, చెల్లు సత్యనారాయణ, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: దళితుల ఉద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ అని మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు, న్యాయవాది బొల్లిపో సునీల్‌రాజ్ పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం ఉండ్రాజవరంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా నేటియువత నడవాలని సూచించారు. ఉండ్రాజవరం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే వేలివెన్ను, కాల్ధరి, మోర్త, దమ్మెన్ను, పాలంగి, చివటం, సూర్యారావుపాలెం, చిలకపాడు, వడ్లూరు, తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నిడదవోలు: కంసాలిపాలెంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి దుర్గేష్, తదితర నాయకులు



చీపురుగూడెంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు



దేవరపల్లిలో నివాళులర్పిస్తున్న సువర్ణరాజు, కూటమి నేతలు



గోపాలపురం: ఉప్పరగూడెంలో నివాళి అర్పిస్తున్న దృశ్యం



ఉండ్రాజవరంలో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దేవంలో జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

• ముఖ్యఅతిథిగా జగ్జీవన్‌రామ్ మనుమడు డా. అన్షుల్ అవిజిత్ హాజరు



డాక్టర్ అన్షుల్ అవిజిత్‌ను సత్కరిస్తున్న జార్జి విక్టర్

తాళ్లపూడి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దేవంలో పార్టీలకతీతంగా అరుంధతీయుల ఆధ్వర్యంలో ఇటీవల పునః నిర్మించిన డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా జగజ్జీవన్‌రామ్ మనవడు డాక్టొర్ అన్షుల్ అవిజిత్ హాజరై శనివారం ఆవిష్కరించారు. అన్షుల్ అవిజిత్‌ను ఆహ్వాన కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ ప్రదేశమంతా అరుంధతీయుల ఆనందోత్సవాలతో సందడిగా మారింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ జార్జి విక్టర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మాజీమంత్రి కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటావు, ముప్పిడి మహాలక్ష్మి, తదితరులు హాజరయ్యారు. అతిథులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యకమంలో గెడ్డం గోపి. గెడ్డం విజయ భాస్కరరావు, సిర్రా గంగారావు, సిర్రా గోపి, వీరా హరిబాబు, పసలపూడి కటాక్షం, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

• రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్

ఉండ్రాజవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మోర్తలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించి, తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నల సంక్షేమానికికూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రబీసీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యంజిల్లాలో 2లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2.50లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి పెంచడంజరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాలోనగదును జమచేయడం జరుగుతుందని ఆయన వివరించారు. గతంలో రైతుభరోసాఅని పేరుపెట్టి అన్నదాతలను మోసం చేసారని మంత్రి గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని మంత్రి దుర్గేస్ చెప్పారు. రైతులకు నాణ్యతలేనిగోనెసంచులను ఇవ్వవద్దని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అన్నంపెట్టే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, నాయకులు, అధికారులపై ఉందని ఆయన వివరించారు. రైతులు ధాన్యం పండిస్తేనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. తొలుత బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ధాన్యంతీసుకువచ్చిన ట్రాక్టర్‌ను మంత్రి దుర్గేష్ నడిపి, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జేసీ చిన్నరాముడు, ఆర్డీవో రాణిసుస్మిత, డిఎస్‌వో ఎస్. భాస్కరరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మోర్తలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలస్తున్న మంత్రి దుర్గేష్

పెద్దగూడెంలో కల్యాణ మండపానికి భూమిపూజ

గోపాలపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సంకల్పానికి నిజాయితీ తోడైతే అనుకున్న లక్ష్యాన్ని అధిగమించవచ్చని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన గోపాలపురంలోని పెద్దగూడెంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నిర్మించతలపెట్టిన కల్యాణ మండపానికి శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆ ప్రాంతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి నిదర్శనంగా కల్యాణ మండపానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో 538 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన మల్లిపూడి తేజస్వికి రాపాక శాంతకుమారి మెమోరియల్ అవార్డుతోపాటు రూ. ఐదువేల నగదును ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మరో రూ.ఐదు వేలు ప్రోత్సాహకంగా అందించారు. మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ, కార్యదర్శి వడ్లపూడి రమేశ్, కాట్రగడ్డ సురేశ్, వేముల నాగరాజు, మాజీ ఎంపీటీసీ కూనపం ప్రసాద్‌బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొడవటి చినవెంకటేశ్వరరావు, తానేటి వీరరాఘవులు, జ్యేష్ఠ శ్రీధర్, పడమట శ్రీనివాస్, కొడమంచిలి శ్యామ్, మద్దిపాటి రమేశ్, ఈలి శరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దగూడెంలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ఖండవల్లిలో 19 రామాలయాలు

పెరవలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఏదైనా గ్రామంలో ఒకటో రెండో రామాలయాలు ఉంటాయి. లేదంటే వీధికి ఒకటి లేదా కులానికి ఒకటి చొప్పున ఐదారు ఉండవచ్చు. కానీ పెరవలి మండలంలోని ఖండవల్లి విశిష్టతే వేరు. ఇక్కడ సుమారు 19 రామాలయాలు ఉన్నాయి. బహుశా ఇన్ని ఏ గ్రామంలోనూ ఉండవు. ఈ విధంగా ఖండవల్లి జిల్లాలోనే ఓ ప్రత్యేక స్థానాన్ని పొందింది. గ్రామంలోని ప్రతీ వీధి లోనూ రామనామ జపం మారుమోగుతుంది. ఈ ఏడాది రామాలయాలు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో నాలుగు రామాలయాలు సుమారు వంద సంవత్సరాలు క్రితమే నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది. మరికొన్ని శిథిలం కావడంతో వాటి స్థానంలో కొత్తవి నిర్మించారు. ఇక్కడ కాపులు, రాజులు, శెట్టిబలిజ, గౌడ, రజకులు, ఎస్సీలు, బ్రాహ్మణులు ఈ విధంగా ప్రతీ ఒక్కరికి ఒక్కో రామాలయం ఉంది.



లంకమాలపల్లిలో పురాతన రామాలయం



పురాతన కాపుల రామాలయం



నూతనంగా నిర్మించిన శెట్టిబలిజ రామాలయం



పురాతన కోలావారి రామాలయం

దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే

కొవ్వూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. దొమ్మేరులో రబీ సీజన్‌కు సంబంధించి శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి, ఆర్డీవో రాణీసుస్మిత ప్రారంభించారు. ధాన్యం లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్‌కు జెండా ఊపి కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పండించిన ధాన్యం అమ్ముకోవడానికి గత ఐదు సంవత్సరాల పాటు రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు తమకు నచ్చిన రైసుమిల్లులకు ధాన్యం పంపించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గోనే సంచులు అందించడం, గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతు ఖాతాలో సొమ్ము జమ చేస్తున్నామన్నారు. గత సీజన్‌లో రెండు గంటల్లోనే సొమ్ము జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మండలంలో 14 కేంద్రా లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, గ్రామ సర్పంచ్ తానేటి కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కరరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎస్. మాధవరావు, డీసీవో కృష్ణకాంత్, తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, కలగర సుబ్బారావు, యలమర్తి శ్రీరాంప్రసాద్, కేవీకే రంగారావు, గారపాటి రామకృష్ణ, జనసేన నాయకులు సుంకర సత్తిబాబు, గంగుమళ్ల స్వామి, ఏవో ఎం. గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.



దొమ్మేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

శ్రీరామనవమికి ప్రత్యేక ఏర్పాట్లు

• విశ్వహిందూ పరిషత్ కొవ్వూరు శాఖ కార్యదర్శి ముత్యాల గంగాధరరావు

దేవరపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అన్ని రామాలయాల్లో శ్రీరామనవమి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు విశ్వహిందూ పరిషత్ ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నట్టు కొవ్వూరు శాఖ కార్యదర్శి ముత్యాల గంగాధరరావు అన్నారు. దేవరపల్లిలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ప్రచారాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో పలుచోట్ల అన్ని దేవాలయాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గంగాధరరావు మాట్లాడుతూ శ్రీరామచంద్రుని జీవితచరిత్రను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాక్షాత్తూ ఆ శ్రీరామన్నారాయణుడే మానవునిగా త్రేతాయుగంలో జన్మించారని, ఆయన్ని మానవులంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అఖిల భారత విష్ణుసహ స్రనామ ఫెడరేషన్ డైరెక్టర్ బలుసు సత్యనారాయణ, దేవరపల్లి అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, ఓరుగంటి వెంకటపతిరాజు, శ్రీనాధ శ్రీనివాసరాజు, తదతరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధరరావు

11న కలెక్టరేట్ వద్ద బీసీ సమర భేరి

• బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్రసేన

• బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద బీసీ సమరభేరి నిరసన చేపడుతున్నట్టు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేన అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణనను గత సీఎం జగన్ చేయించారని, కానీ వాటిని బహిర్గతం చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారని చెప్పారు. అటుపై అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు వద్ద ఆ రిపోర్ట్ ఉన్నప్పటికీ వాటిని బయట పెట్టడం లేదన్నారు. దీనివల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ ఎస్టీలు కలిసి రాజ్యాధికారం సాధిస్తామన్నారు. కాన్షీరాం ఆశయ సాధనకు బెహన్‌జీ మాయావతి నాయకత్వంలో బీఎస్‌పీ పనిచేస్తోందన్నారు. 11న కలెక్టరేట్ వద్ద జరిగే సమరభేరి కార్యక్రమంలో బీసీ సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్, ఇన్‌చార్జి పరమట గణేశ్వరరావు, నిడదవోలు, రాజమండ్రి రూరల్, రాజానగరం, కొవ్వూరు మండలాల అధ్యక్షులు బి.మునేంద్ర, కొండపల్లి సూరిబాబు, కొల్లేటి అబ్బులు, ఆనందరావు, నాయకులు కొంకి రమేష్, నక్కా వెంకటరత్నం పాల్గొన్నారు.

నేడు ఎంపీ పురందేశ్వరి శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరు

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు ఏవీ అప్పారావు రోడ్డులోని రామాలయం సెంటర్లో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొంటారని ఎంపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం క్వారీమార్కెట్ సెంటర్లోని జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు. ఇక్కడే పార్టీలో చేరిక కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రాజానగరం మండలం వెలుగుబందలో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొంటారు. సాయంత్రం రాజమహేంద్రవరం పుష్కరఘాట్ వద్ద శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగే శ్రీరామ శోభాయాత్రలో ఎంపీ పురందేశ్వరి పాల్గొంటారని ఎంపీ కార్యాలయం పేర్కొంది.